

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 100 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 26 - సెప్టెంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## అంగరంగ వైభవంగా ప్రారంభమైన మెగా డీఎస్సీ ఉత్సవ్ సభ..



2

★1994 నుంచి 2025 మధ్య 14 డీఎస్సీలను సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో నిర్వహించారు.

★దీంతో 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనతను తెలుగుదేశం, కూటమి ప్రభుత్వాలు దక్కించుకున్నాయి.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న మెగా డీఎస్సీ ఉత్సవ్ సభకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ నుంచి బయలుదేరారు. మొత్తం 7 ప్రత్యేకమైన బస్సుల్లో సభా ప్రాంగణానికి

# తిరుమలలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

## - ఏఐతో రద్దీ నియంత్రణ

▶▶ ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో కలిసి శ్రీవారిని దర్శించుకున్న సీఎం

▶▶ తిరుమలలో వేంకటాద్రి నిలయాన్ని ప్రారంభించిన ఉపరాష్ట్రపతి, సీఎం

▶▶ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన చంద్రబాబు



వివరాలు 2లో..

అమరావతి : తిరుమలలో భక్తుల సౌకర్యార్థం మరో రెండు ప్రధాన ప్రాజెక్టులను ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదుగా వేంకటాద్రి నిలయం పీఏసీ-5 వసతి సముదాయం ప్రారంభమయ్యాయి. ఈ రెండు ప్రాజెక్టులు భక్తుల దర్శన అనుభవాన్ని

సీఎంను 'కుప్పం ఎమ్మెల్యే' అన్న వైసీపీ ఎమ్మెల్సీ...

## మండలిలో రగడ



● సీఎం చంద్రబాబును 'కుప్పం ఎమ్మెల్యే' అని పిలిచిన వైసీపీ సభ్యుడు రమేశ్ యాదవ్

● తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన టీడీపీ ఎమ్మెల్సీలు... క్షమాపణ చెప్పాలని డిమాండ్

● వివాదాస్పద వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించిన ఛైర్మన్

● జగన్‌ను 'పులివెందుల ఎమ్మెల్యే' అనడానికి ప్రతిగా వైసీపీ కౌంటర్

● ఇకపై మంత్రులను నియోజకవర్గాల పేర్లతోనే పిలుస్తామని స్పష్టీకరణ

## 97 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు డీల్

# 62 వేల 370 కోట్లతో ఒప్పందం

❖64శాతం దేశీయంగా తయారైనవే ఉంటాయన్న రక్షణశాఖ

❖2027-28 నుంచి నూతన యుద్ధవిమానాలను అందించనున్న హెచ్‌ఏఎల్



2

ఢిల్లీ : వైమానిక దళం కోసం 97 తేజస్ తేలికపాటి యుద్ధ విమానాల కొనుగోలుకు హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తో కేంద్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. 97 యుద్ధ విమానాల కొనుగోలుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించిన నెల రోజుల తర్వాత తో రక్షణశాఖ ఒప్పందంపై సంతకం చేసింది. ఇందులో 68 సింగిల్ సీట్? ఫైటర్ ఎయిర్?క్రాఫ్ట్? కాగా మరో 28 ట్విన్? సీట్? విమానాలు ఉన్నాయి. 2021లో 48 వేల కోట్ల రూపాయల విలువైన 83 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు తో రక్షణ శాఖ ఒప్పందం చేసుకుంది. తాజాగా చేసుకున్న ఒప్పందం రెండోది. 97 తేజస్-లను 62 వేల 370 కోట్లతో రక్షణ శాఖ కొనుగోలు చేయనుంది. ఈ యుద్ధ విమానాల్లో ఆధునిక ఫీచర్లైన స్వయం రక్షా కవచ్, నియంత్రణ వ్యవస్థలు

కాంగ్రెస్ ప్రభుత్వంపై

## తీవ్ర వ్యతిరేకత ఉంది..



పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపు

అందరితో మమేకం కావాలని,

గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలన్న కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, తెలంగాణ ప్రజానీకం మిగతా..2లో

## వెనుకబడిన వర్గాల కోసం

# 'మోస్ట్ బ్యాక్‌వర్డ్ జస్టిస్ మేనిఫెస్టో'

❖బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ రాహుల్ గాంధీ కీలక ప్రకటన

❖ 'బీజేపీ అబద్ధాలు చెబుతోంది. దారి మళ్లించే కుట్రలు చేస్తోంది.



ఢిల్లీ : బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మోస్ట్ బ్యాక్?వర్డ్ జస్టిస్ మేనిఫెస్టో విడుదల చేశారు. వెనుకబడిన వర్గాలను బలోపేతం చేయడం, వారి భాగస్వామ్యాన్ని పెంచడమే దీని ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'బీజేపీ అబద్ధాలు చెబుతోంది. దారి మళ్లించే కుట్రలు చేస్తోంది. కాంగ్రెస్ మాత్రం వెనుకబడిన, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు పూర్తి హక్కులు కల్పించడంలో కట్టుబడి ఉంది. బిహార్‌లో వెనుకబడిన వర్గాలను బలోపేతం చేసి, వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి మేం ఈ మేనిఫెస్టో తీసుకొస్తున్నాం. ఈ వర్గాల ప్రగతికి విద్యే అత్యుత్తమ మార్గం. అందుకే విద్యా రంగంలో వారికి మరింత అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నాం' అని రాహుల్ గాంధీ రాసుకొచ్చారు. మిగతా..2లో

## జీఎస్టీ సంస్కరణలపై స్పందించిన సీఐఐ వెస్టర్న్ రీజియన్ అధ్యక్షుడు బాగ్లా

జీఎస్టీ సంస్కరణలు పరిశ్రమలకు పన్ను దాఖలును సరళీకృతం చేశాయన్న బాగ్లా

కొత్త చట్టం కింద ప్రభుత్వం రెండు ప్రధాన మార్పులను చేపట్టిందని వెల్లడి

భారత ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధి పథంలో ఉందని వ్యాఖ్య




ఢిల్లీ : ఇటీవలి జీఎస్టీ సంస్కరణలు పరిశ్రమలకు పన్ను దాఖలును సరళీకృతం చేశాయని, తద్వారా మిగతా..2లో

## నేను భారత్‌కు పెద్ద అభిమానిని, ఆ దేశమంటే చాలా ఇష్టం : అమెరికా మంత్రి

భారత్‌తో ఇంధన వాణిజ్యాన్ని మరింత పెంచుకోవడానికి ఎదురు చూస్తున్నామని వ్యాఖ్య

అద్భుతమైన మిత్ర దేశం భారత్‌తో ఇంధన సహకారాన్ని విస్తరించుకోవాలన్న మంత్రి

న్యూఢిల్లీపై పెనాల్టీలు విధించాలని అమెరికా కోరుకోవడం లేదన్న క్రిస్ రైట్



ఢిల్లీ : భారత్‌కు తాను పెద్ద అభిమానినని, ఆ దేశమంటే తనకు చాలా ఇష్టమని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ అన్నారు. ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద ప్రజాస్వామ్య మిగతా..2లో

## సచివాలయంలో ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిన కొండా సురేఖ, సీతక్క



2

● 'ఒక్కేసి పువ్వేసి చందమామ' అంటూ మహిళా ఉద్యోగులతో బతుకమ్మ ఆడిన మంత్రులు

● బతుకమ్మలను పేర్చి ఇళ్ల నుంచి తీసుకువచ్చిన ఉద్యోగినులు

● గడ్డం సంతోష్ రూపొందించిన బతుకమ్మ పాటను ఆవిష్కరించిన మంత్రులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క సచివాలయంలో మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు.

## భారీ వర్ష సూచన.. అన్ని జిల్లాల కలెక్టర్లకు

# సీఎం రేవంత్ రెడ్డి హై అలెర్ట్



హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. అన్ని కలెక్టర్లు హై అలెర్ట్ గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. అవసరమైతే ముందుగానే ప్రజలను ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలను తరలించాలని సూచించింది. అన్ని కాజ్ వేలను పరిశీలించి రోడ్లపైకి వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ట్రాఫిక్ ను నిలిపివేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించడంతో పాటు, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యాసంస్థలు కూడా వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షం కురిసే సమయంలో అనవసరంగా జనం రోడ్లపైకి రావొద్దని సూచించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి.

## హైదరాబాద్‌లో బతుకమ్మ ఉత్సవాలు..

# గిన్నిస్ రికార్డ్ లక్ష్యంగా 29న వేడుకలు..

హైదరాబాద్ : ఈ నెల 29న గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రులు మాట్లాడుతూ.. ఈ నెల 27న ట్యాంక్‌బండ్ పై బతుకమ్మ కార్నివాల్, 28న బైక్, సైకిల్ ర్యాలీలు, 29న సరూర్‌నగర్ స్టేడియంలో 10 వేల మంది మహిళలతో బతుకమ్మ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, 30న ట్యాంక్ బండ్‌పై సద్దుల బతుకమ్మ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు, దీనికి అనుగుణంగా ప్రతిష్ఠాత్మకంగా సన్నాహాలు జరగాలని సూచించారు. ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, ట్యాంక్ బండ్‌తో పాటు పీవీ మార్గ్, సచివాలయం, సరూర్ నగర్ స్టేడియం పరిసర ప్రాంతాలన్నింటినీ విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు.



### బతుకమ్మల నిమజ్జనం

బతుకమ్మలను నిమజ్జనం చేసే ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అలర్ట్ చేశారు. మహిళలకు సౌకర్యాలు కల్పించాలని వారు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పండగ ప్రాశస్త్యానికి అద్దం పట్టేలా హైదరాబాద్‌లో చారిత్రక ప్రదేశాలతో పాటు ప్రధాన జంక్షన్లను అందమైన ఆకృతులతో, విద్యుత్ దీపాలతో అలంకరించాలి, వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. పర్యాటక, సాంస్కృతిక, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పోలీస్, ట్రాన్స్‌కో, ఇతర శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మిగతా..2లో

# సంపాదకీయం

## మతమేదైనా జాతీయతే ప్రధానం

1963 భారత గణతంత్ర దినోత్సవాల్లో కవాతు వందనంలో పాల్గొనటానికి అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రత్యేకంగా ఆహ్వానించిన ఒక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. చరిత్ర తెలియని ఇప్పటి తరానికి ఇది వింతగా అనిపించవచ్చు. కానీ, నెహ్రూ అలా చేయటానికి గల ఒక బలమైన కారణం%-% 1962 నాటి చైనా దురాక్రమణ వల్ల జరిగిన యుద్ధంలో గాయపడిన సైనికులకు తక్షణ వైద్యం అందేలా చేయటంలోను, శ్రీనగర్ విమానాశ్రయంలో పేరుకుపోయిన మంచు పెళ్లల్ని తొలగించటంలోను ఆరెస్సెస్ స్వయంసేవకులు చేసిన అసాధారణ సేవ. ఆరు దశాబ్దాల తరువాత 2020%-%2022 కాలంలో కొవిడ్ కారణంగా ఉత్పన్నమైన భయంకర పరిస్థితుల్లో అదే సేవా స్ఫూర్తితో పనిచేసిన స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. దేశంలో ఏ ప్రమాదాలూ, ఉపద్రవాలూ ఎక్కడ సంభవించినా ఎవరూ ఆహ్వానించకుండా తనంత తానుగా రంగంలోకి దిగి సేవలందించటం సంఘ్ ప్రవృత్తి. ఇంతటి సేవా స్ఫూర్తి కలిగిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆవిర్భవించి ఈ 2025 విజయదశమి నాటికి వందేళ్లు 1925లో విజయదశమి శుభదినాన కేవలం ఐదుగురు యువకులతో నాగపూర్‌లో కేశవరావు బలిరాం హెడ్గేవార్ 'రాష్ట్రీయ స్వయం సేవక సంఘా'న్ని స్థాపించారు. కేశవరావు పూర్వీకులు తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాదు జిల్లా బోధన్ దగ్గర కందుకూరు గ్రామానికి చెందినవారు. అక్కడి నుంచి వారు మహారాష్ట్రలోని నాగపూర్ ప్రాంతానికి వలస వెళ్లారు. కేశవరావు పేద కుటుంబంలో జన్మించి, కష్టాలు అనుభవిస్తూనే, కలకత్తాలో డాక్టర్ విద్య పూర్తి చేసారు. ఆయన బాల్యం నుంచి దేశభక్తి, జాతీయవాదం, భారతీయ సంస్కృతి, ఇతిహాసాల పట్ల మక్కువ చూపేవారు. ఆంగ్లేయులను మనదేశం నుంచి పారద్రోలాలనే భావనతో రగిలిపోయేవారు. అయితే, స్వాతంత్ర్యం కోసం పోరాటంలో హింసకు తావుండకూడదని విశ్వసించేవారు. కలకత్తా నుంచి నాగపూర్‌కి తిరిగివచ్చి, స్థానిక యువకులను సమావేశపరిచి వారిని స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనేలా ప్రోత్సహించారు. వారికి అవసరమైన వ్యాయామశాలలు, అఖాడాలు నిర్వహించారు. కాంగ్రెస్‌లో చేరి బాలగంగాధర తిలక్, మహాత్మగాంధీ, సుభాష్ చంద్రబోస్, డా. ముంజె వంటి నాయకులతో కలిసి పనిచేసి, మహారాష్ట్రలో యువ నాయకుడిగా ఎదిగారు. బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని కారాగార శిక్ష అనుభవించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొంటున్న సమయంలోనే ఆయన మనసులో ఒక అంతర్మథనం సాగుతూ ఉండేది. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇంతకుముందు లేదా? ఆ స్వాతంత్ర్యాన్ని ఎందుకు కోల్పోయాం? ఎందుకు మన దేశం 700 సంవత్సరాలపాటు బానిసత్వంలో మగ్గింది? ఈ అంతర్మథనం, తర్వాత సుదీర్ఘమైన అధ్యయనం వల్ల ఆయనకు ఒక విషయం స్పష్టమైంది. ఒకప్పుడు ప్రకృతిని ఆరాధించే మన భారతీయతలో ఏకత్వం ఉంది. వర్గం, వర్ణం, భాష, ప్రాంతం, సంప్రదాయం పేరుతో అనైక్యంగా ఉండడం వల్లనే అనేక విదేశీ దండయాత్రల్లో మనం ఓడిపోయాం. తిరిగి దేశానికి పూర్వ వైభవ స్థితిని తేవాలన్న దృఢమైన, అచంచలమైన సంకల్పం ఆయనలో కలిగింది. దేశం కోసం, ధర్మం కోసం, సమాజం కోసం సర్వస్వాన్ని అర్పించి సేవ చేసే యువకుల బృందమే భారతదేశానికి పూర్వ వైభవ స్థితిని తీసుకురాగలదని ఆయన విశ్వసించారు. మన ప్రాచీన ఋషులు, మునులు, సంతులు, తత్త్వవేత్తలు బోధించిన విషయాలను దృష్టిలో పెట్టుకుని, ఆ హిందుత్వం, భారతీయత మూర్తీభవించిన సంఘటిత సమాజాన్ని నిర్మించడానికై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను స్థాపించారు. శిల్పి ఒక రాయిని చెక్కి శిల్పం చేసినట్టుగా, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతి భారతీయునిలో అంతర్లీనంగా ఉన్న ఉన్న శక్తిని జాగృతం చేసి, ఆ వ్యక్తిని క్రమశిక్షణ, దేశభక్తి, జాతీయతతో నింపటానికి తన శాఖల ద్వారా ప్రయత్నిస్తున్నది. అలాంటి శాఖల విస్తరణే సంఘ్ కార్యం. సంఘ్ ఏనాడూ మతంతో ముడిపడిలేదు. మతమేదైనా జాతీయతే ప్రధానంగా భావించింది. "ఇది నా మాతృభూమి. నా మాతృభూమి కోసం సర్వస్వాన్ని త్యాగం చేస్తాను. అవసరమైతే ప్రాణ త్యాగమైనా చేస్తాను" అన్న సంకల్పం ఉంటే చాలు. అందుకే సంఘ్ ప్రార్థన 'నమస్తే సదా వత్సలే మాతృభూమి' అంటూ మొదలవుతుంది.

# ట్రంప్ అధికప్రసంగం!




అమెరికా అధ్యక్షుడై ఎనిమిది నెలలు దాటుతున్నా అధ్యక్ష ఎన్నికల మనఃస్థితి నుంచి డోనాల్డ్ ట్రంప్ ఇంకా బయటపడినట్టు లేరు. అడ్డగోలు హామీలూ, ఆర్భాటపు ప్రకటనలూ, స్వోత్కర్షలూ, శాపనార్థాలూ ఏ దేశ ఎన్నికల ప్రచార సభల్లోనైనా రివాజు. కానీ న్యూయార్క్‌లో మంగళవారం జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశ సందర్భంలో అవన్నీ ట్రంప్ నోట వినబడ్డాయి. 150 దేశాల అధినేతలూ, వారి ప్రతినిధులూ ఇందులో పాల్గొంటున్నారు. తనకిచ్చిన 15 నిమిషాల వ్యవధిని అతిక్రమించి ట్రంప్ దాదాపు గంటసేపు వారినుద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రసంగం ఆద్యంతం గమనిస్తే ఆయన అమెరికా అధ్యక్షుడిగా కాక వ్యక్తిగత హోదాలో మాట్లాడారని, సభాసదులు ఓటర్లనే భావనలోనే ఆయనున్నారనిపిస్తుంది. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ వైఫల్యాలను ప్రస్తావించటం మొదలుకొని, తాను సాధించాననుకుంటున్న విజయాలను ఏకరువు పెట్టడం వరకూ ఆయన దేన్నీ వదల్లేదు. పర్యావరణం, పునర్వినియోగ ఇంధన వనరులు వగైరాలన్నీ మోసగాళ్ల పన్నాగమని ట్రంప్ నిశ్చితాభిప్రాయం. వాటిని అమలుచేసే వాళ్లంతా బుద్ధిహీనులని ఆయన వ్యాఖ్యానించారు. ఉద్రిక్తతలను తగ్గించటంలో, యుద్ధా లను నివారించటంలో సమితిసహా అన్ని సంస్థలూ విఫలమైతే, తాను ఒంటిచేత్తో ఏడు యుద్ధాలను ఆపానని ప్రకటించుకున్నారు. యధావిధిగా భారత్%-%పాక్ యుద్ధం కూడా ఈ జాబితాలో వుంది. దీంతో సహా ఆయన ప్రస్తావించిన ఏ అంశానికీ ఆధారాల్లేవు. ఏటా సెప్టెంబర్‌లో సమితి సర్వసభ్య సమావేశాలు జరగటం, ధరిత్రి ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించటం ఆనవాయితీ. ఈసారి సంస్థ 80వ సంస్థాపక దినోత్సవం సమీపిస్తున్నందున 'కలిసుంటేనే మెరుగ్గావుంటాం' అనే అంశం ప్రాతిపదికగా 'శాంతి, అభివృద్ధి, మానవహక్కులు' తదితర విషయాలపై అధినేతలంతా ప్రసంగించాలి. ప్రాతి పదిక అంశం మొదలుకొని దేనిపైనా ట్రంప్‌కు ఏకీభావం లేదు. అసలు ఆయన వ్యవహరిస్తున్న తీరుకూ, అక్కడ చర్చిస్తున్న అంశాలకూ చుక్కెదురు. మానవ నాగరికతా ప్రస్థానానికి మూలకారణమైన వలసలంటేనే ఆయనకు ఏహ్యభావం. సరిహద్దుల్ని మూసివేసి, బయటివారు రాకుండా కట్టడి చేయాలని యూరప్ దేశాలకు ఆయన హితబోధ చేశారు. స్వాభిమానంగల దేశాలన్నీ తమ సంస్కృతి, సంప్రదాయాలతో, మతంతో సంబంధంలేనివారి నుంచి ప్రజలనూ, సమాజాలనూ రక్షించుకునే హక్కుండాలని ఆయన చెప్పిన మాట ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే ఆయన పూర్వీకులు జర్మన్ సంతతివారు. అసలు అమెరికాయే వలసదారుల దేశం. ఆ వలసదారులు పొట్టపోసుకోవడానికి వచ్చిన వారు కాదు. మూలవాసులైన అనేక జాతుల వారిని సమూలంగా తుడిచిపెట్టినవారు. మొన్నీమధ్యే బ్రిటన్ వెళ్లి ఘనమైన రాజవంశ ఆతిథ్యం స్వీకరించి, ఆ దేశాన్ని పొగడ్తలతో ముంచెత్తిన ట్రంప్ సమితి ప్రసంగంలో మాత్రం దాన్ని దుయ్యబట్టారు. వలసలను అడ్డుకోలేక పోతున్నదని ఆ దేశంపై ట్రంప్ అభియోగం. చట్టబద్ధ వలసలను సైతం నేరంగా పరిగణించటం, వేరే దేశాల వారెవరూ వుండటానికి వీల్లేదన్న రీతిలో మాట్లాడటం ఆశ్చర్యకరం. ప్రపంచ కుబేరుడైన ఎలాన్ మస్క్ తాను హెచ్1బి వీసాతోనే వచ్చానని స్వయంగా ప్రకటించుకున్నారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, ఆల్ఫాబెట్ చీఫ్ సుందర్ పిచాయ్‌లు సైతం ఆ వీసాతో ప్రవేశించినవారే. ఈ ముగ్గురూ లక్ష కోట్ల డాలర్ల టర్నోవర్‌గల వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. అమెరికా అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారు. అయినా ట్రంప్‌కు వలసలు ససేమిరా ఇష్టం ఉండవు. గతకాలపు అమెరికా అధ్యక్షుల ఆచరణ ఎలావున్నా ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో వారి ప్రసంగాలు గంభీరంగా ఉండేవి. ఈ ప్రపంచానికి చోదకశక్తి తామేనన్న అభి ప్రాయం కలిగించటానికీ, తమతోనే భవిష్యత్తుందని చెప్పటానికీ ప్రయత్నించేవారు. ట్రంప్ అందుకు భిన్నం. ప్రపంచదేశాలపై నిందలేయటం, అమెరికా కష్టాలకు వారంతా కారణమన్నట్టు మాట్లాడటం ఆయనకు రివాజు. ఆయన తాజా ప్రసంగం కూడా ఆ కోవ లోనే సాగింది. తమ మాట చెల్లుబాటు కావటంలేదన్న ఉక్రోషంతో ఆయన సమితిని డొల్లసంస్థగా అభివర్ణించారుగానీ...నిజానికి దాని ఉన్నత లక్ష్యాలకు గండికొట్టి, ఆ సంస్థను నామమాత్రావశిష్టం చేసింది అమెరికాయే.

# ప్రపంచీకరణకు రివర్స్ గేర్.. యువత అమెరికా కలలు కల్లలేనా?




దుర్మార్గమైన 50 శాతం టారిఫ్ వడ్డన తర్వాత ట్రంప్ అన్నయ్య తన భారతీయ సోదరులకు మరో దుర్మార్గపు వడ్డన సిద్ధం చేశారు. హెచ్‌వన్-బి వీసా ఫీజు పెంచి ఇప్పటికే అతలాకుతలమైపోతున్న భారత ప్రజానీకానికి మరో గిఫ్ట్ ప్యాకెట్ ఇచ్చారు. హెచ్‌వన్-బి వీసా మీద పనిచేస్తున్న ఉద్యోగులు అమెరికాకు బయట ఉంటే తక్షణమే అమెరికా గడ్డమీద అడుగుపెట్టం డోయ్ అని ఢంకా కొట్టారు. ఇదే అనువైన సమయమని అమెరికాకు భారత్ నుండి ఫ్లైట్ చార్జీలు 50 వేల నుండి లక్షలకు పెంచేశారు. ఈ చర్యలతో కుదేలైపోతున్న ఐటీ రంగం మన కళ్ల ముందు కనిపిస్తోంది.

డెడ్‌లైన్స్ ఒత్తిడి, ఏఐ పోటీ.. దెవలపర్లను తినేస్తున్న బర్న్‌ఔట్..

హెచ్‌వన్-బి వీసా ఉద్యోగులు ఇక నుండి తమ వీసా కోసం మూడు వేలు, అయిదు వేల డాలర్లు చెల్లించే కథకు ఫుల్ స్టాప్. నేడు అమెరికా కలలను సాకారం చేసుకోవాలనుకుంటే 85 లక్షల రూపాయలు సంవత్సరానికి వీసా కోసం మాత్రమే ఖర్చు పెట్టాల్సిన గడ్డు పరిస్థితి వచ్చింది. అంటే 1900 శాతం ఛార్జ్ పెరిగింది. సెప్టెంబర్ 20న అమెరికా కాలమానం ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త వీసాల కోసం ఇక నుండి 85 లక్షల రూపాయలను సంవత్సరానికి ఖర్చు చేయాల్సి ఉంటుంది.

సెలవు సరదా.. విషాదం కాకూడదు!

ఇండియన్స్ కోసమే 70 శాతం వీసాలు..

హెచ్‌వన్-బి వీసాను 1990లో అమెరికా అమలు చేసింది. టెంపరరీగా తమ దేశంలోని కొన్ని రంగాల్లో పనివారు అవసరం అని భావించి ఈ వీసాను ప్రమోట్ చేసింది. 2023లో 23 శాతం ఇండియన్ ఇంజినీర్లు అమెరికాలో ఈ వీసా ద్వారా పనిచేశారు. అది 2025లో 65 శాతానికి చేరుకుంది. ఇప్పుడు ఈ ఫీజు పెంచడంతో అమెరికాలో ఈ వీసాలను ఉపయోగించుకున్న కొన్ని కంపెనీలు నేడు ఇరకాటంలో పడ్డాయి. హిందుస్థాన్ టైమ్స్ ప్రకారం, 2024లో మూడు లక్షల 99వేల 395 మందికి హెచ్‌వన్-బి వీసా మంజూరు కాగా, అందులో భారతదేశం శాతం 71గా ఉంది. చైనా శాతం 11.7గా ఉంది. 2022లో భారత దేశం శాతం 81గా ఉంది. అక్టోబర్ 2022 నుండి సెప్టెంబర్ 2023 వరకు మంజూరైన నాలుగు లక్షల వీసాలలో 72 శాతం వీసాలు ఇండియన్స్ కోసమే కంపెనీలు వాడుకున్నాయి. ఈ లెక్కన చూస్తే, అత్యంత ప్రభావం భారతదేశం మీద మాత్రమే పడబోతుందని స్పష్టమవుతుంది.

ఒక ఓటు.. ఐదేళ్ల భవిష్యత్తు!

ఐటీ బూమ్ పేరుతో..

ప్రపంచీకరణ తర్వాత 1990ల నుండి వచ్చిన ఐటీ బూమ్ భారతదేశ కంపెనీలకు, భారతదేశ యువతరానికి ప్రాణవాయువును అందించింది. ఇంజనీరింగ్ డిగ్రీలు చేసి అమెరికా వెళ్లి లక్షలు గడించి తమ కలల్ని సాకారం చేసుకోవాలనుకున్న ఒక తరం ఆ రోజుల్లో సిద్ధమయింది. తమ కుటుంబ సభ్యులు యూఎస్‌లో ఉన్నారని చెప్పుకుంటూ గర్వంగా ఫీల్ అయ్యే ఒక అసహజమైన సాంస్కృతిక వాతావరణం ఏర్పడింది. దానికి తోడు అమెరికా అల్లుడు అంటూ వివాహాల మార్కెట్ రేట్లు కూడా అలానే పెరిగాయి. ఇంజనీరింగ్ కాలేజీలు అమెరికా ఆశలు అమ్ముకొని పుట్టగొడుగుల్లా వ్యాపించి లక్షలు వసూలు చేసేసి డిమాండ్ కంటే సప్లైని పెంచేసి లాభాల సంచుల్ని నింపుకున్నాయి.

ప్రజాస్వామ్యం పేరు మీద అవినీతి రాజ్యం.. మన యువత నేపాల్ బాట పట్టక తప్పదా?

వీసా ఖర్చులు ఎవరు భరించాలి?

అమెరికాలో భారతీయ నిపుణులకు ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలు వీసా ఖర్చులను కంపెనీలే భరిస్తాయి. అయితే అది అప్పుడున్న పరిస్థితి. ప్రస్తుతం సంవత్సరానికి 85 లక్షలు చెల్లించడానికి దాదాపు 70 శాతం ఉద్యో గులకు అలాంటి జీతాలు లేవు. మరి కంపెనీలు ఇంత అధిక శాతాన్ని వీసా కోసం ఆ దేశాలకు ఎందుకు అందిస్తాయి? అన్నది ఒక ప్రశ్న. కాబట్టి ఈ రిస్కు ఏ కంపెనీలు కూడా ఇకముందు తీసుకునే పరిస్థితిలో ఉండవు. అవి ఐటీ స్టాఫ్ మీద విడిచి పెట్టేస్తాయి. వారు కూడా అంతంత ఫీజులను చెల్లించే స్థితిలో ఉండకపోవడం ద్వారా కొత్తవారు అమెరికా కలల్ని కలలుగానే ఉంచేసుకుంటారు.

ఇప్పుడు వారితో దేశానికి ముప్పా?

అంతర్జాతీయ పెట్టుబడికి ఒక నేల కావాలి. అత్యంత చవగ్గా దొరికే శ్రామికులు కావాలి. వారు శారీరక శ్రామికులైనా, మేధా శ్రామికులైనా సూత్రం ఒక్కటే. అందుకే ప్రపంచీకరణ అంటూ వారి ప్రయోజనాలకు పనికొచ్చే విధంగా వ్యవస్థను అటూ ఇటూ సర్దుకున్నారు. చవగ్గా దొరికే శ్రామికుల్ని గతంలో తేయాకు పంటల్లో బ్రిటీష్ వారు ఉపయోగించిన విధంగానే, అమెరికాలో ఐటీ పరిశ్రమలో కూడా ఉపయోగించుకున్నారు. ప్రయోజనం పొందింది రెండు వైపులా కార్పొరేట్ వర్గాలే.. మరలా ఇదే ఐటీ శ్రామికులు దేశానికి ముప్పు అని కొత్త ప్రవ చనాలు వల్లిస్తున్నారు..

ప్రయోజనమంతా కార్పొరేట్లదే..!

ఐటీ శ్రామికులు అమెరికా లాంటి దేశాలకు పయనించడం ద్వారా ఆ దేశాలకు బాగా పనికొచ్చింది. ప్రయోజనం పొందింది ఆ దేశాల కార్పొరేట్ వర్గమే. మరలా అవుట్ సోర్సింగ్ అంటూ అవే సర్వీసులు మరింత తక్కువ జీతాలకు భారతీయ శ్రామికులతో పని చేయించి ప్రయోజనం పొందింది మరలా కార్పొరేట్ వర్గమే. ఇదే శ్రామికులు సరైన ఉత్పత్తిని అందించడం లేదని పన్నెండు, పద్నాలుగు గంటలు పని చేయమని సెల విచ్చింది అవే కార్పొరేట్లు. అంతకంటే ఉన్నతమైన మరో మార్గం లేక అందులోనే అడ్జస్ట్ అయిపోయిన ఒక వర్గం ఇది.

### రివర్స్ అయిన ప్రపంచీకరణ..

దేశాల మార్కెట్లు ఓపెన్ చేయాలనీ, గోద్రెజ్ తాళాలు కూడా బద్దలు కొట్టేసి ఓపెన్ చేయాలనీ దాన్నే ప్రపంచీకరణ అంటారనీ, ప్రపంచీకరణలో ప్రతి దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందనీ 1990 నుండి మనకు నేర్పారు. మనం కూడా ఉత్తమ విద్యార్థుల్లాగా దాన్నే కంఠస్థం చేశాం. మరి ఇప్పుడు చూస్తే కథ, స్క్రీన్ ప్లే మరోలా మారిపోయింది.

# బీసీ క్రీమీలేయర్ పెంపునకు మోక్షమెప్పుడో?



ప్రజాస్వామ్యం ముసుగులో నడుస్తున్న కులస్వామ్యంలో, రాజ్యాంగంలోని లోపాలు నేడు బీసీ, ఎంబీసీ, సంచార, అర్ధ సంచార జాతుల కులాలకు శాపంగా మారాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1993 నుంచి 2025 వరకు ఓబీసీ/బీసీ రిజర్వేషన్ల అమల్లో క్రీమీలేయర్ (సంపన్న శ్రేణి) ఆదాయ పరిమితిని పది సార్లు పెంచాలి. కానీ, నేటి వరకు నాలుగు సార్లు మాత్రమే సమీక్షించి, పెంచడం వల్ల లక్షలాది మంది ఓబీసీ/బీసీ విద్యార్థులు, నిరుద్యోగులు రిజర్వేషన్లను కోల్పోతున్నారు. విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ నేతృత్వంలోని జనతాదళ్ ప్రభుత్వం 1990లో కేంద్రప్రభుత్వ ఉద్యోగాల్లో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా గుర్తింపు పొందిన ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) వారికి 27 శాతం రిజర్వేషన్లను అమలుచేసింది. తొమ్మిది మంది జడ్జీలతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 6:3 మెజారిటీతో ఈ రిజర్వేషన్లను ఆమోదించింది. ఓబీసీ/బీసీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ (సంపన్న శ్రేణి) వర్గాలను గుర్తించి, వారిని రిజర్వేషన్ల పరిధి నుంచి తొలగించాలని ఆ తీర్పులో ధర్మాసనం పేర్కొంది. అందుకుగానూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. 1992లో ఓబీసీలలో సంపన్న శ్రేణి వారిని గుర్తించడానికి జస్టిస్ రామ్‌నందన్ ప్రసాద్ అధ్యక్షతన జాతీయ స్థాయి నిపుణుల కమిటీని కేంద్రం నియమించింది. సదరు కమిటీ ఓబీసీ కులాల్లోని ఆరు వర్గాలకు చెందినవారి సంతతిని సంపన్న శ్రేణిగా గుర్తిస్తూ నివేదికను సమర్పించింది. ఆ నివేదిక ప్రకా రం 1. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారుబీ 2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులుబీ 3. పారామిలటరీ, వాయుసేన, నావికా దళాల అధికారులుబీ 4. వ్యాపారుల వార్షిక ఆదాయంబీ 5. వ్యవసాయ భూములను ఆస్తులుగా కలిగినవారుబీ 6. వార్షిక ఆదాయ పరిమితి ఉన్నవారు సంపన్నశ్రేణి కిందికి వస్తారు. ఇందులో చివరిదైన ఆదాయ పరిమితిలో తల్లిదండ్రుల వార్షిక ఆదాయ పరిమితిని లక్ష రూపాయలుగా-ఉద్యోగుల జీతభత్యాలు, వ్యవసాయ ఆదాయాలను మినహాయించి నిర్ధారించింది. అదేవిధంగా ప్రతి మూడేండ్లకోసారి పునఃసమీక్షించి ఆదాయ పరిమితిని పెంచాలని సూచిస్తూనే, అవసరమైతే రూపాయి విలువ హెచ్చుతగ్గులను దృష్టిలో పెట్టుకొని కాలపరిమితికి ముందే సమీక్షించాలని చెప్పింది. ఆ నివేదికను 1993లో ఆమోదిస్తూ అప్పటి కేంద్రం ఉత్తర్వులను జారీచేసింది. అయినా నేటికీ నాలుగే సార్లు ఆదాయ పరిమితిని పెం చడం విచారకరం. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ 2017లో సంపన్న శ్రేణి వార్షిక ఆదాయ పరిమితిని రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచింది. కేరళ ప్రభుత్వం బీసీ కులాల్లోని సంపన్న శ్రేణి వారిని గుర్తించడానికి కేంద్రం నిర్ధారించిన నిబంధనలను మార్చింది. 1999లో ఇంద్రా సహానీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇం డియా కేసు తీర్పులో కేరళ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం తప్పుబట్టింది. సంపన్న శ్రేణి నిర్ధారణకు కేంద్ర నిబంధనలను అమలు చేయాలని ఆదేశించింది. అప్పటినుంచి దేశంలోని అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వ నిబంధలను అమలు చేస్తున్నాయి. 1993 నుంచి నేటి వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రతి మూడేండ్ల కు క్రీమీలేయర్ ఆదాయ పరిమితిని సమీక్షిం చి పదిసార్లు పెంచినట్లయితే, నేడు వార్షిక ఆదాయ పరిమితి రూ.30 లక్షలుగా ఉండేది. ఆదాయ పరిమితి నిబంధనను సమీక్షించి, ఆ పరిమితిని పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఉంది. కానీ, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయ పరిమితిని పెంచడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగా లక్షలాది మంది ఓబీసీ/బీసీ విద్యార్థులు జన్మతః రాజ్యాంగయుతంగా పొందాల్సిన రిజర్వేషన్లను కోల్పోతున్నారు. 1992 నాటి మండల్ కమిషన్ తీర్పులో రిజర్వేషన్లకు సంబంధించి ప్రధాన అంశాల గురించి సుప్రీం వివరంగా చెప్పింది. ఇందులో రిజర్వేషన్లను స్థూలంగా రెండు రకాలుగా పేర్కొంది. 1.షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను సామాజిక/నిలువు రిజర్వేషన్లుగా పరిగణించాలని, 2.మహిళా, దివ్యాంగులు, స్పోర్ట్స్, పదవీ విరమణ పొం దిన సైనికుల రిజర్వేషన్లను సమాంతర/ ప్రత్యేక రిజర్వేషన్లుగా పరిగణించాలని తెలిపింది. ఆర్టికల్స్ 15(4), 16 (4) ప్రకారం అమలుచేస్తున్న షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్లను కుల ప్రాతిపదికన కల్పించిన రిజర్వేషన్లుగాబీ ఇతర వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను కుల ప్రాతిపదికన కాకుండా వర్గాల/తరగతుల ఆధారంగా కల్పించినట్లు చూడాలని సదరు తీర్పులో తెలిపింది. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓబీసీ/బీసీ జాబితాల్లో కులాలను చేరుస్తున్నాయి కనుక, ఆయా కులాల కుటుంబాల్లో సామాజికంగా అభివృ ద్ధి చెందినవారిని సం పన్న శ్రేణిగా గుర్తించి రిజర్వేషన్లు పొందే అర్హ త నుంచి వారిని మినహాయించాలన్నది. భారత రాజ్యాంగ రచనలోనే బీసీ కులాలకు అన్యాయం జరిగింది. కులాలను కాస్త వర్గాలుగా/ తరగతులుగా గుర్తించారు. అం దుకే, ఓబీసీ/బీసీ క్రీమీలేయర్ సమస్యను అధిగమించాలంటే రాజ్యాంగ సవరణే మార్గమని గుర్తించాలి. రాజ్యాంగంలో విద్య, ఉద్యోగాల్లో ఓబీసీ/బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అధికరణలు 15(4), 15(5) 340, 338బీ, 342ఏ, 366లోని 26 (సీ)లో సూచించినట్టు 'సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులు' అనే పదాలను 'సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలుగా' మార్చాలి. అదే విధంగా స్థానిక సంస్థల్లో ఓబీసీ/బీసీ రిజర్వేషన్లకు సంబంధించి 243డీ, 243టీ అధికరణల్లో పేర్కొన్నట్టు 'వెనుకబడిన తరగతి పౌరులు' అనే పదాలను 'సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలుగా' మార్చాలి. ఇలా చేయకపోతే ఓబీసీ/బీసీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ సమస్య, జనాభా దామాషా పద్ధతిలో బీసీ రిజర్వేషన్ల పెంపు, బడ్జెట్‌లో ఆర్థిక వాటా మొదలగు సమస్యలను అధిగమించడం అసాధ్యమవుతుంది. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం తక్షణమే బీసీ రిజర్వేషన్ల అమలుపై న్యాయపరమైన సమస్యల శాశ్వత పరిష్కారానికి రాజ్యాంగాన్ని సవరించాలి. ఓబీసీ/బీసీ కులాల సంపన్న శ్రేణి వార్షిక ఆదాయ పెంపు విషయంలో కేంద్రప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదు. 1993లో నిర్ధారించిన ఆరు నిబంధనలను కొనసాగిస్తూనే, చివరిదైన ఓబీసీ/బీసీల సంపన్న శ్రేణి వార్షిక ఆదాయాన్ని ఉద్యోగుల జీతభత్యాలు, వ్యవసాయ ఆదాయాలను మినహాయించి రూ.30 లక్షలకు పెంచేందుకు చర్యలు చేపట్టాలి.

# కళ్యాణదుర్గం పట్టణంలోని వివిధ కళాశాలల్లో సురక్ష వెహికల్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో విద్యార్థుల్లో చైతన్యం



అనంతపురం, క్రైమ్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు... కళ్యాణదుర్గం పట్టణంలోని వివేకానంద కాలేజ్, చిక్కప్ప గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు- అనర్థాలపై అవగాహన చేపట్టారు. "సురక్ష" డిస్ప్లే బొలేరో వాహనాన్ని ఆయా కళాశాలల వద్దకు తీసికెళ్లి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయిస్తూ విద్యార్థులను అప్రమత్తం చేశారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు( డిజిటల్ అరెస్టు, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్, ఫైల్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ )... రోడ్డు ప్రమాదాలు నియంత్రణ ( హెల్మెట్ / సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాల పాటింపు) ...గంజాయి, మాదక ద్రవ్యాలు, అనర్థాలపై అవగాహన చేశారు.

# నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవానికి హాజరైన ఉమామహేశ్వర నాయుడు





కళ్యాణదుర్గం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం రూరల్ మండలం పి.టి.ఆర్. పల్లి తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ నాగేష్ నాయక్ ఆహ్వానం మేరకు వారు నూతనంగా కళ్యాణదుర్గం పట్టణం పార్వతి నగర్లో నిర్మించిన గృహ ప్రవేశానికి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి తలారి సత్తి, రూరల్ మండలం జడ్పిటిసి బొమ్మయ్య, ఎంపీపీ ఆంజనేయులు,ముద్దినాయనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చంద్రనాయక్, ఎంపీటీసీ వెంకటేశులు, నరేంద్రరెడ్డి, భాస్కర్ రెడ్డి, శివలింగ రెడ్డి,సుబ్బారాయుడు, మంజు, మధు, అక్కులప్ప వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డు పంపిణీ చేసిన కూటమి నాయకులు.



లింగాల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** పులివెందుల: లింగాలలో ప్రజలకు అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డ్స్ ను అందజేసిన లింగాల మండల టీడీపి సీనియర్ నేత దేవిరెడ్డి సంజీవ రెడ్డి లింగాల మండల సింగిల్ విండో అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి గ పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ "పేద ప్రజలకు నాణ్యత కలిగిన రేషన్ సరఫరా పొందేందుకు, అక్రమాలు, అవినీతి కట్టడికి స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో దోహదపడతాయి. కార్డు సైజులో, క్యూఆర్ కోడ్‌తో తయారైన ఈ స్మార్ట్ కార్డులు పూర్తిగా టెక్నాలజీ ఆధారంగా పని చేస్తాయి. కూటమి ప్రభుత్వం పాలనలో పారదర్శకత, ప్రజాసేవ లక్ష్యంగా ఇలాంటి శ్రేయస్కరమైన కార్యక్రమాలు కొనసాగుతాయి" అని తెలిపారు.ప్రతి లబ్ధిదారునికి కుటుంబ సభ్యుల వివరాలు సహా పూర్తిస్థాయిలో కార్డులు ఇవ్వడం జరిగింది..గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది నిర్ధారణతో, బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా కార్డుల పంపిణీ పూర్తయింది. పేద ప్రజలకు నమ్మకాన్ని, సురక్షిత పాత్రికేయాన్ని కలిగిస్తుందని దేవిరెడ్డి సంజీవ రెడ్డి అన్నారు.

# ప్రీతం ఆత్మకూర్ వాడాలు పరిశీలన



ఆత్మకూర్/ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** తెలంగాణ టీపిసిసి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగరి ప్రితం ఆత్మకూర్ గ్రామంలోని దళిత వాడాలను తిరిగి పరిశీలించారు. 200 యూనిట్ల ఇన్దిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతుల రుణ మాఫీ, పంటలకు 500 బోనస్, వాడాల్లో స్ట్రీట్ లైటింగ్ పరిస్థితిని సమీక్షించారు. చైర్మన్ గ్రామస్థులతో భేటీ అయ్యి, సమస్యలుంటే నేరుగా తెలియజేయమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరిటి ఆధ్వర్యంలో దళిత రత్న డా. పెరుమాండ్ల రామకృష్ణ, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ నత్తి కోర్నెల్, సంగే మహేంద్ర, నాగెల్లి కిరణ్, కొగిల శ్రీనివాస్, తనుగుల పద్మారావు, కొమ్ముల ప్రభాకర్, తనుగుల శంకర్, బరుపట్ల అయోధ్య, కొగిల మొగిలి, కొమ్ము రమేష్, బరుపట్ల యుగేందర్, కొగిల సారంగపాణి, జన్ను సాంబయ్య, కోటి జన్నారపు కరుణాకర్, నాగెల్లి మధుకర్, కుక్కముడి రవి, బరుపట్ల రమేష్, ఎలీషా మరియు వారి టీం పాల్గొన్నారు.

# దీపం-2 పథకంలో రాయితీ జమ కాని లబ్ధిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

## జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్




పుట్టపర్తి- **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** జిల్లాలో దీపం-2 పథకం క్రింద రాయితీ జమ కాని లబ్ధిదారుల యొక్క సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సి ఎస్ డి టి లను, గ్యాస్ ఏజెన్సీల ను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో దీపం-2 పథకం పై రాయితీ జమ కాని ఫెయిల్యూర్ కేసులపై పౌరసరఫరాల శాఖ డీటీలు, గ్యాస్ ఏజెన్సీ లతో సమన్వయ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా దీపం-2 పథకం క్రింద బ్యాంకులలో రాయితీ జమ కాని లబ్ధిదారుల వివరాలను అందజేయాలని ఎల్ డి ఎం కు సూచించారు. గ్యాస్ ఏజెన్సీలు లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు లేకుండా రాయితీ జమ అయ్యేలా బ్యాంకులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రతివారం సి ఎస్ డి టి లు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. అనంతరం సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వంశీకృష్ణ రెడ్డి, ఎల్ డి ఎం రమణ కుమార్, సి ఎస్ డి టి లు, గ్యాస్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.



# జవహర్ నవోదయాలో 2026 లో 9, 11 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు కొరకు ఆన్లైన్ దరఖాస్తు దాఖలు కొరకు ఆఖరు తేదీ పొడిగింపు.







లేపాక్షి సెప్టెంబర్ 25 **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** చివరి తేదీ అక్టోబర్ 7 వరకు పొడిగింపు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి లేపాక్షి నవోదయ విద్యాలయ సమితి ప్రిన్సిపాల్- పుట్టపర్తి జవహర్ నవోదయ విద్యాలయాలలో 9,11 తరగతులకు ఖాళీగా ఉన్న సీట్ల కు సెలెక్షన్ టెస్ట్ ద్వారా ప్రవేశం కొరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ జరుగుచున్నవని లేపాక్షి నవోదయ విద్యాలయ సమితి ప్రిన్సిపల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల దాఖలు చివరి తేదీని 07 అక్టోబరు 2025 వరకు పొడిగించడమైనదన్నారు. అభ్యర్థులు ఈ క్రింద లింకును దర్శించడం ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. 9 వ తరగతి ఆన్లైన్ లింక్ కొరకు :

# రామగిరి మండలంలో 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టుకు ప్రధాని వర్చువల్ శంకుస్థాపన

### 1047 ఎకరాలలో భారీ ప్రాజెక్ట్ ఉపాధి అవకాశాలు పెరుగనున్నాయి

### ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన రంగంలో దేశానికి మార్గదర్శి రాష్ట్రం

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

రామగిరి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు గురువారం మధ్యాహ్నం రాజస్థాన్ రాష్ట్రం బాన్సువార నుంచి వర్చువల్ విధానంలో శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలంలో 1047 ఎకరాలలో నిర్మించనున్న 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాబోయే రోజుల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు పునరుత్పాదక ఇంధనంలో ఆంధ్రప్రదేశ్ స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్తుందని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. రామగిరి మండలంలో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, సెకి వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబు, ధర్మవరం ఆర్డీఓ ఏ.మహేష్, సెకి ఈడి శివ శంకర్ నాయుడు, తాసిల్దారు రవి, సెకి అధికారులు, సిబ్బంది, మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు. వర్చువల్ గా సోలార్ మెగా పార్కుకు ప్రధాని గారు శంకుస్థాపన చేసిన అనంతరం... కార్యక్రమం సభా వేదికలో తెలుగు, ఇంగ్లీష్, హిందీలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కలెక్టరు ఏ. శ్యాంప్రసాద్, సెకి వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబుతో కలిసి లాంఛనంగా ఆవిష్కరించారు.

**అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ: -**

రామగిరి మండలంలో 1047 ఎకరాలలో 300 మెగావాట్ సౌర విద్యుత్ ప్రాజెక్టుకు నేడు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారిచే వర్చువల్ గా శంకుస్థాపన చేసుకోవడం మనందరికీ సంతోషదాయకం. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు




నాయుడు ఒక విజనరీ లీడర్. భారతదేశంలో అన్ని రాష్ట్రాల కన్నా అన్ని రంగాలలో మన ఆంధ్రప్రదేశ్ ముందుండాలని ఆయన ఎప్పుడు ఆకాంక్షిస్తుంటారు. అది ఆటో రంగం ఫార్మా రైతాంగం కు డబల్ డిజిట్ గ్రోత్ వ్యవసాయం, ఉద్యానవనం, సిరి కల్చర్, పాడి పరిశ్రమ రంగాలు, వీటితోపాటు స్వచ్ఛతలో కూడా అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రం ముందుండాలని ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి గారికి మనమందరం తోడ్పాటు అందించి మన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే క్లీన్ అండ్ గ్రీన్ 2024 పాలసీని కూడా ముఖ్యమంత్రి గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఇందులో దేశంలోని అన్ని రాష్ట్రాలు మన ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయి. రెన్యువబుల్ ఎనర్జీలో మన ఆంధ్రప్రదేశ్ ఒక పయనీరుగా ఉంది. ఇప్పటివరకు రాష్ట్రం మొత్తం మీద దాదాపు 5 వేల మెగా సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసుకుంటున్నాం. అందులో ఇంచుమించుగా అధిక భాగం మన సత్యసాయి అనంతపురం జిల్లా నుంచి ఉత్పత్తి అవుతోంది. రాబోయే రోజుల్లో ప్రామాణికంగా పదివేల మెగావాట్ల దిశగా ఎనర్జీలో ప్రపంచంలోనే సత్యసాయి జిల్లా ఒక ల్యాండ్ మార్క్ గా మారేందుకు కృషి చేస్తున్నాం. ఇక్కడ మనకు చుట్టూ పచ్చని కొండలు ఉన్నాయి సోలార్ పార్కు రాబోతోంది. రామగిరి ప్రపంచం మొత్తం గర్వించే రోజు ఈ రోజు. మనకి సహజంగా తరగని వనరులు ఉంటాయి. సూర్యుని శక్తి ఎంతైనా తరగదు. దాన్ని ఎంత వినియోగించుకున్నా ప్రకృతికి పర్యావరణానికి ఎలాంటి నష్టం ఉండదు. ఈ జిల్లాలో గాలి కూడా ఎక్కువగా ఉంది. దాన్ని కూడా మనం సద్వినియోగం చేసుకోవాలి. సహజ వనరులను వినియోగించుకోవడంలో మనం ముందు ఉండాలి. ముఖ్యంగా బొగ్గు ఆధారిత విద్యుత్ తో పోలిస్తే క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పర్యావరణానికి ఎంతో మేలు కలిగిస్తుంది. ఇంకా అద్వాన్సా హైడ్రో ఎనర్జీ వస్తోంది. వీటన్నిటిలో ముందు చూపుతో ప్రభుత్వం ముందుకు వెళుతుండడం శుభపరిణామం. సూర్యరశ్మి ద్వారా ఇంట్లో విద్యుత్ ఉత్పత్తి అయ్యేవిధంగా పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. వ్యవసాయ విద్యుత్ కొరకు పీఎం కోసం పథకాలను కూడా అమలు చేస్తున్నాం. ఈ సౌర విద్యుత్ ఇక్కడికి రావడం వల్ల దాదాపుగా ఈ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సెకి వారిని కలెక్టర్ కోరారు. సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పడిన తర్వాత సిఎస్ఆర్ లో భాగంగా విద్యా, వైద్యం, జీవనోపాదులపై మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి) వీసీ అండ్ ఎండి కమలాకర్ బాబు మాట్లాడుతూ... రాయలసీమ ప్రాంతంలో వర్షాభావం ఉండడం, పంటలు లేకపోవడం, భూములు ఎక్కువగా ఉండడం వల్ల భూమి ఎక్కువగా ఉంది. అందులోనూ పుట్టపర్తి జిల్లా రామగిరి ప్రాంతంలో 1047 ఎకరాలలో 300 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని ప్రధాని సంకల్పించడం ఈ ప్రాంత వాసుల అదృష్టం. తద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో వారికి దాదాపు 1000 మందికి ఉపాధి లభిస్తుంది. ఈ ప్రాజెక్టు సిపిఎస్.యు, ట్రాన్చే రెండు మూడవ దశ క్రింద సెకి కి కేటాయింపులో భాగంగా ఇక్కడ 300 మెగావాట్ల సౌర విద్యుత్ పార్కు వస్తోంది. వయబులిటి ఫండింగ్ మద్దతుతో ఈ ప్రాజెక్టు స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తికి, కార్బన్ పాదముద్రను తగ్గించడానికి, ఉపాధిని సృష్టించడానికి మరియు స్థానిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి భారతదేశపు పునరుత్పాదక ఇంధనం మరియు ఇంధన భద్రతా లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి గణనీయంగా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోలార్ ఏర్పాటులో బాగా కృషిచేసిన అచీవర్స్ కు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. అలాగే కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ తో పాటు బహుమతులను కూడా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

# 7వ రాష్ట్ర స్థాయి రెవిన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవలు

అనంతపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు సాంస్కృతిక ఉత్సవాలు- 2025 పోస్టర్ ఆవిష్కరణ ఈ నవంబరు 7,8,9 -2025 తేదీలలో అనంతపురంలోని క్రీడా మైదానంలో నిర్వహించనున్న 7 వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా మరియు సాంస్కృతిక ఉత్సవాలు - 2025 కి సంబంధించి ఈ రోజు (25-09-2025) న, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, మరియు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, , ఏ.పి.రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు , మరియు జనరల్ సెక్రటరీ శ్రీ రామిశెట్టి వెంకట రాజేష్ ఆధ్వర్యంలో "7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు 2025" కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కలెక్టర్ ఆఫీస్ లో ఏ.పి.ఆర్.ఎస్.ఏ రాష్ట్ర నాయకత్వం, శ్రీ సత్యసాయి జిల్లా %ఉ% అనంతపురము జిల్లా నాయకత్వం మరియు శ్రీ సత్యసాయి జిల్లా, రెవెన్యూ డివిజన్ అధికారుల సమక్షంలో నిర్వహించబడింది.

**లాటరీ విధానంలో డ్రెస్ కోడ్ ఎంపిక**

అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొనే 26 జిల్లాలు మరియు



సి.సి.ఎల్.ఏ కార్యాలయం మొత్తంగా 27 యూనిట్ల నుండి పాల్గొనే కంటింజెంట్ల కు సంబంధించిన డ్రెస్ కోడ్ రంగులను లాటరీ పద్ధతిలో నిర్ణయించి ప్రకటించడం జరిగింది. ఈ ఉత్సవాలు ఉద్యోగుల్లో స్నేహభావం, ఐక్యత, క్రీడాస్ఫూర్తి మరియు సాంస్కృతిక విలువలను పెంపొందించడానికి తోడ్పడతాయని శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అభిప్రాయం వ్యక్తం చేసారు. బొప్పరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని సెలెక్టెడ్ క్రీడాకారులందరు రాబోయే క్రీడలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఏ.పి. రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామిశెట్టి వెంకట రాజేష్ ,ఏ.పి.ఆర్.ఎస్.ఏ. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జి.సోమశేఖర్, అనంతపురం జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ శ్రీకాంత్ రెడ్డి , గ్రీన్ ఫీల్డ్ హైవే శ్రీ రామసుబ్బయ్య, పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి శకుమారి %ూ%. సువర్ణ, , కదిరి రెవిన్యూ డివిజన్ అధికారి శ్రీ . శర్మ , కో ఆర్డినేషన్ సూపరింటెండెంట్ శ్రీమతి షేక్సేన, గోరంట్ల తహసీల్దార్ %+%.మారుతీ, %ూణజ% తహసీల్దార్ శ్రీ %ు%. శ్రీనివాస రెడ్డి, బుక్కపట్నం తహసీల్దార్ %ఖ%. నరసింహులు, పెనుకొండ తహసీల్దార్ శ్రీమతి స్వాతి, డిప్యూటీ తహసీల్దార్ ప్రభావతి, అనంతపురం మరియు సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఆర్. ఎన్ .దివాకర్ , శ్రీ కే. మధు నాయక్ మరియు జిల్లాలోని ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు ప్రతి ఒక్కరూ ఒక గంట శ్రమించి... స్వచ్ఛ హిందూపూర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

### పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి

### మొక్కలు నాటి సంరక్షించే పర్యావరణాన్ని కాపాడాలి

### పి యం సూర్యఘర్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

### హిందూపూర్ పట్టణంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను పక్కాగా నిర్వహించేందుకు కృషి

### మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్









హిందూపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** ప్రతిరోజు ప్రతి ఒక్కరూ ఒక గంట శ్రమించి... స్వచ్ఛ హిందూపూర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం హిందూపూర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ మున్సిపల్ పార్క్ వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో... జిల్లాలో చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్" నినాదంతో చేపట్టిన




శ్రమదాన కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ చైర్మన్, కమిషనర్, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ అసోసియేషన్, స్థానిక మహిళలు తదితరులతో మున్సిపల్ పార్కులో మరియు అక్కడి చుట్టుపక్కల పరిసరాలలో చెత్తను ఏరివేయడం, పిచ్చి మొక్కల తొలగింపు, పరిసరాలను పరిశుభ్రం చేయడం తదితరాలలో కలెక్టర్ స్వయంగా పాల్గొని చెత్తాచెదారాలు, పిచ్చి మొక్కలను తొలగించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొంటూ మొక్కలు నాటి, పెంచి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం స్థానికుల ఇళ్ల వద్దకు వెళ్లి విడివిడిగా తడి పొడి చెత్తలను అందజేయడం, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఈరోజు దేశ, రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్" నినాదంతో శ్రమదాన కార్యక్రమంలో పాల్గొనాలని దేశ ప్రధాని మోడీ గారు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన పిలుపు మేరకు నేడు హిందూపూర్ పట్టణంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఏంటంటే... మన అందరం కూడా అంటే కేవలం అధికారులు మాత్రమే కాకుండా, ఇక్కడ ఉన్నటువంటి ప్రతి పౌరుడు ప్రతి మహిళ అందరు కూడా భాగస్వామ్యులు అయితేనే గాని మన చుట్టుపక్కల ఉన్న పరిసరాలను శుభ్రం చేసుకోలేము. ప్రతి ఒక్కరిలో బాధ్యతను పెంచాలి. మీ అందరి యొక్క శ్రమను కూడా జోడిస్తే మన చుట్టూ ఉన్నటువంటి పర్యావరణాన్ని గాని, పరిసరాలు గాని బాగు చేసుకోవడం అవకాశం ఉంటుంది. హిందూపూర్ పట్టణంలో తెలుగు యువత, ఇక్కడ ఉన్న వాకర్స్ క్లబ్, ఇక్కడి స్వచ్ఛంద సంస్థలు అందరూ కూడా ఇప్పటికే స్వచ్ఛ హిందూపూర్ అనేటువంటి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిసి చాలా సంతోషం






అనిపించింది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నాను. స్వచ్ఛ హిందూపూర్ కొరకు దీన్ని ఇలాగే కొనసాగించాలి. మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలి. స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గారు కూడా దీన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా రూపొందించేందుకు కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములై రాష్ట్రం దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మన శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నాం. ఈరోజు "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్" లో ఒకరోజు అందరు కలిసికట్టుగా ఒక గంట పాటు శ్రమదానం చేయాలని కార్యక్రమం ఈరోజు జరుగుతోంది. స్వచ్ఛతాహి వారోత్సవాల్లో మొదటి రోజు నుంచి కూడా ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు వాకర్ అసోసియేషన్, మహిళలను భాగస్వాములుగా చేసుకుంటూ పెద్ద ఎత్తున పట్టణంలో అన్ని వార్డులు కూడా పరిశుభ్రత కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ వారి పరిసరాలలోని వ్యర్థాలను తొలగించుకోవాలి. సమాజంలో ఆరోగ్య సంరక్షణ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించి, చెత్తాచెదారాలను తొలగించే కార్యక్రమాలలో పాలుపంచుకోవాలన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొంటూ మొక్కలు నాటి పెంచి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటూ పని



చేయాలని కోరారు. స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిశుభ్రతలో బాగా కృషిచేసిన 8 మంది మున్సిపల్ శానిటేషన్ వర్కర్లను స్థానికుల సమక్షంలో... శాలువా, మెమెంటోలతో కలెక్టరు, మున్సిపల్ చైర్మన్ సత్కరించారు. అలాగే హిందూపూర్ పట్టణంలో సప్లమ్మ వీధి సుగూరులో పీఎం సూర్య ఘర్ సబ్సిడీ పథకం ద్వారా లబ్ధిదారు జి. నర్మద ఇంటిపై 3.24 కిలోవాట్లతో ఏర్పాటు చేసుకున్న రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ను కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ప్రారంభించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని.. ప్రతి ఒక్కరూ సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు వాకర్స్ అసోసియేషన్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవులు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి ...




కనేకల్ న్యూస్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సెలవులు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు తరగతులు విద్యార్థుల మధ్య తారతమ్యం సృష్టించడం సరైనది కాదు. ఇది వివక్షతకు దారితీస్తోంది ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులను ఉల్లంఘించి పాఠశాలలను నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలు, విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఈరోజు కణేకల్ మండలం పత్రిక సమావేశం లో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ.దసరా సెలవులు ప్రకటించినప్పటికీ, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి పాఠశాలలు, కళాశాలలు నడుపుతున్న ప్రైవేట్,కార్పొరేట్ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేసి సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. అయితే, కణేకల్, రాయదుర్గం, కేంద్రంలో అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ ఉత్తర్వులను లెక్క చేయకుండా విద్యార్థులను బలవంతంగా పాఠశాలలకు రప్పిస్తూ తరగతులు నిర్వహిస్తున్నాయన్నారు. మండల విద్యాశాఖాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై వారు మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సెలవులు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు తరగతులు నిర్వహించడంపై ఇటు విద్యార్థులు, అటు తల్లిదండ్రుల మధ్య తారతమ్య భేదాలు సృష్టించబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదవని వారిగా, ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా కష్టపడి చదివేవారిగా బేధాభిప్రాయాలు వెల్లివెత్తుతాయని అన్నారు. ప్రభుత్వ విద్యార్థులు, ప్రైవేట్ విద్యార్థుల మధ్య వెలకట్టలేని తారతమ్యం సృష్టించబడుతోందన్నారు. ఇది రాను రాను విద్యార్థుల మధ్య వివక్షతకు దారితీసే అవకాశం ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ తంతు కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల మధ్య తారతమ్యం సృష్టించకుండా ఏ పాఠశాలలో చదువుతున్నప్పటికీ విద్యార్థులందరికీ ఒకే విధమైన విధి విధానాలు, అన్ని ప్రభుత్వ ఉత్తర్వులు సమానంగా అమలయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం కార్యదర్శి బాబా పకృద్దీన్, నాయకులు శ్రీకాంత్, గంగిరెడ్డి, సురేష్, చిన్న, రంజిత్, అనిల్, ఆర్ సురేష్, చరణ్ తదితరులు పాల్గొన్నరు,

## కాలం చెల్లిన తినుబండారాలు, పానీయాలు విక్రయం

### ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యం, ప్రజల ఆరోగ్యానికి ముప్పు



ఆత్మకూరు:/ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** మండల పరిధిలో కాలం చెల్లిన పానీయాలు, తినుబండారాల విక్రయం పెద్ద సమస్యగా మారింది. కొక్కకోలా, పెప్సీ, హ్యాపీ వంటి కంపెనీల సరఫరా ద్వారా మార్కెట్లోకి వచ్చే కోకోకోలా, స్ప్రైట్, తంసప్, మాజా, పలిపీ ఆరెంజ్, పెప్సీ, స్లైస్, ఆపిల్ జ్యూస్, బాదం జ్యూస్, ఓఆర్ఎస్ జ్యూస్ వంటి బాటిళ్లు, బేకరీ ఐటమ్స్, స్వీట్లు, లడ్డూలు, బాదుషాలు, పాల ఉత్పత్తులుపాలు, పెరుగు, మాంసం వంటి వస్తువులు వినియోగదారుల ఆరోగ్యానికి పెద్ద ముప్పు కలిగిస్తున్నాయి. తేదీలు స్పష్టంగా ముద్రించబడినా, అమ్ముడు కాని స్టాక్‌ను కొత్త సరుకుతో మార్పిడి చేయకుండా పాతవాటిని విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. కొంతమంది డీలర్లు, సరఫరాదారులు బాటిళ్లు, ప్యాకెట్లపై గడువు తేదీలను తొలగించి మోసపూరిత విక్రయాలు జరుపుతున్నారని స్థానికులు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్లక్ష్యం వహించడం. ఇలాంటి మార్పులు, గడువు తేదీలలో మోసం జరుగుతున్నప్పటికీ, అధికారులు వీటిపై ఎలాంటి పరిశీలన, చర్యలు చేపట్టడం లేదు. స్థానికులు కౌంటర్లు, షాపులపై ఎక్సైజ్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు సమీక్ష నిర్వహించకపోవడం తీవ్ర అసంతృప్తిని కలిగించిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే స్పందించి, కచ్చితమైన తనిఖీలు చేసి, బాధ్యత లేని కంపెనీలు, డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేస్తున్నారు.

## నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.



పుట్టపర్తి నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 25 : జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

## ఏక్ దిన్.. ఏక్ ఘంట.. ఏక్ సాథ్ కార్యక్రమం స్ఫూర్తితో ప్రజలు అందరూ తమ వంతు బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జిల్లా కలెక్టరేట్ ని మొదటగా గ్రీన్ ఆఫీస్ గా తీర్చిదిద్దుతాం..

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురము, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** స్వచ్ఛత హి సేవా, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాథ్ కార్యక్రమం స్ఫూర్తితో ప్రజలు అందరూ తమ వంతు బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకూడదని, మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించి పర్యావరణాన్ని కాపాడడంలో మన వంతు బాధ్యతగా అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ఏక్ దిన్ - ఏక్ ఘంట - ఏక్ సాథ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ లో స్వచ్ఛత హీ సేవ స్ఫూర్తితో శ్రమదానం చేసి కలెక్టరేట్ ఆవరణాలను శుభ్రం చేసి చెత్తను తొలగించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, అధికారులు, ప్రజలు, మున్సిపల్ శాఖ, పారిశుధ్య కార్మికులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాథ్ (ఒక రోజు - ఒక గంట - అందరము కలిసి) కార్యక్రమం స్ఫూర్తితో ప్రజలు అందరూ తమ వంతు బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకూడదని, మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించి పర్యావరణాన్ని కాపాడడంలో తమ వంతు బాధ్యతగా అందరూ ఉండాలని అన్నారు. ప్రతి రోజు చాలా మంది ప్రజలు కలెక్టరేట్ కు వస్తుంటారని, ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. స్వచ్ఛత హీ సేవా, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో మున్సిపల్ శాఖ వారి సమన్వయంతో పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో అన్ని ప్రాంతాల్లో ఒకే సారి ఈ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం చేయకుండా పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. అక్టోబర్ 2 నాటికి మున్సిపల్ స్థాయిలో బట్ట బ్యాగులను పంపిణీ చేయనున్నామని అన్నారు. రీసైకిల్ ప్లాస్టిక్ ఉపయోగిస్తే పర్యావరణం దెబ్బతింటుందని, అది భూమిలో కలిసి పోదని, ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 3 లక్షల మొక్కలు నాటడం జరిగిందని, నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం కూడా చాలా ముఖ్యమన్నారు. ప్లాస్టిక్ కి ప్రత్యామ్నాయంగా జ్యూట్, బట్ట సంచులను వాడాలన్నారు. అలాగే అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు గ్రీన్ ఆఫీస్ లు గా ప్లాస్టిక్ వాడకం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్ మొదటగా గ్రీన్ ఆఫీస్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. అనంతరం స్వచ్ఛత హీ సేవా స్వర్ణాంధ్ర స్వచాంధ్ర ప్రతిజ్ఞ చేసి అందరితో చేయించారు. అనంతరం పలువురికి పర్యావరణ హిత బట్ట బ్యాగులు పంపిణీ చేశారు. తదనంతరం స్వచ్ఛత హీ సేవా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సెల్ఫీ పాయింట్ నందు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తదితరులు సెల్ఫీ దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ఈ, ఈఈ షాకిర్, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ శాఖ, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని అడ్డంకులు సృష్టించినా మెగా డీఎస్సీని ఆపలేకపోయారు

ఇది ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ సందర్భంగా

ఎమ్మెల్యే దగ్గుపాటి

మంత్రి నారా లోకేష్ వలనే ఇంత

వేగంగా ప్రక్రియ జరిగిందన్న దగ్గుపాటి












అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** ఎన్ని అడ్డంకులు సృష్టించినా వైసీపీ నాయకులు మెగా డీఎస్సీని ఆపలేకపోయారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అమరావతిలోని సచివాలయం సమీపంలో జరిగిన మెగా డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం గురువారం సాయంత్రం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు డిఎస్సీకి ఎంపిక కావడంతో వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఆరేళ్లుగా మెగా డీఎస్సీ కోసం ఎంతోమంది నిరుద్యోగులు వేచి చూస్తున్నారని.. వారి కల ఇప్పటికి సహకారమైందన్నారు. ప్రభుత్వంలో నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి మోసం చేశారన్నారు. కనీసం ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని విమర్శలు చేశారు. కానీ ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కచ్చితంగా ఒక మెగా డీఎస్సీ తోనే మీ ముందుకు వస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే 15 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టారన్నారు. కానీ మెగా డీఎస్సీ పూర్తయితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతో వైసిపి పరోక్షంగా కోర్టు కేసుల ద్వారా అడ్డుకోవాలని చూసిందన్నారు. 150 రోజుల్లో 150 కేసులు వేసిన మెగా డీఎస్సీని ఆపలేకపోయారన్నారు. మంత్రి నారా లోకేష్ డీఎస్సీ పై ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రక్రియను పూర్తి చేశారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 15 డీఎస్సీలు జరిగితే టీడీపీ హయాంలోనే 14 జరిగాయన్నారు. టీడీపీ హయాంలో 2 లక్షల మంది టీచర్లను నియమించారంటే విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇస్తున్న ప్రాధాన్యత ఏంటో అర్థమవుతుందన్నారు. వైసీపీలో లాగా విద్యను రాజకీయం చేయకుండా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక సంస్కరణలతో మార్పులు తీసుకొస్తున్నారన్నారు. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించేలాగా చర్యలు తీసుకుంటామని.. నవంబర్లో మరోసారి టెట్ నిర్వహిస్తామని మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటనపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

## బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను ఖచ్చితంగా పూర్తి చేయాలి

- : లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించరాదు

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురము, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించి కేటాయించిన రుణాల లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిగా ఖచ్చితంగా చేరుకోవాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం (మార్చి 2025 - జూన్ 2025 క్వార్టర్)లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంఈజిపి, ముద్ర, పీఎం విశ్వకర్మ, తదితర కేంద్ర, రాష్ట్ర పథకాలకు సంబంధించిన రుణాల లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. పలువురు బ్యాంకర్లు లక్ష్యాలను చేరుకోవడంతో పురోగతి తక్కువగా ఉందని, వెంటనే పురోగతి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకుల బ్రాంచ్ లు పంచాయతీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆయా బ్యాంకులు క్యాంపులు ఆపడానికి వీలులేదన్నారు. బ్యాంకుల నుంచి లబ్ధిదారులకు మెసేజ్ ల ద్వారా సమాచారం అందించాలన్నారు. రూడ్ సెట్ ద్వారా మరింత ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు బ్యాంకులు సిఎస్ఆర్ యాక్టివిటీ కింద ఆర్థిక సహకారం అందించాలన్నారు. పిఎస్ఎల్ లక్ష్యాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించిన రుణాల లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకోవాలని, ఇందులో అలసత్వం ఉండరాదన్నారు. విద్యా రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు గతేడాదికన్నా చాలా తక్కువగా ఇచ్చారని, మరింత పెంచాలని, ఎడ్యుకేషన్ రుణాలను కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మంజూరు చేయాలన్నారు. మెప్మా పరిధిలో పీఎం స్వానిధి కింద రుణాలు మంజూరు చేసి గ్రౌండ్ చేయించాలని బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలో పీఎంఎఫ్ఎంఈ కింద 300 యూనిట్ల మంజూరుపై బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో బ్యాంకర్లు అవసరమైన సహకారం అందించాలన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద సిబిల్ స్కోర్ లేకుండా రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఎల్.డి.ఎం నరేష్ రెడ్డి, ఆర్.బి.ఐ అధికారి రాహుల్ అగర్వాల్, ఏపిజిపి ఆర్ఎం శ్రీదేవి, నాబార్డు ఏజిఎం అనురాధ, డిఆర్డిఏ పిడి శైలజ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, జిల్లా పరిశ్రమల శాఖ జెడ్ఎం శ్రీనివాసరావు, డ్వామా పిడి సలీమ్ భాష, మెప్మా పిడి విశ్వజ్యోతి, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఎస్ఈ కార్పొరేషన్ ఈడి కుముద, ఏడిసిసి బ్యాంక్ సీఈవో సురేఖ రాణి, ఆయా బ్యాంకుల అధికారులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, సెకి వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబు, ధర్మవరం ఆర్డీఓ ఏ.మహేష్,



రామగిరి **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** గురువారం మధ్యాహ్నం రాజస్థాన్ రాష్ట్రం బాన్సువార నుంచి అణు, పునరుత్పాదక, విద్యుత్ ప్రసరణ, రైల్వే మరియు ప్రజా మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడంలో భాగంగా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి - ) ఆధ్వర్యంలో... శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలంలో 1047 ఎకరాలలో నిర్మించనున్న 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌కు వర్చువల్ గా శంకుస్థాపన చేసిన దేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ రామగిరి మండలంలో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, సెకి వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబు, ధర్మవరం ఆర్డీఓ ఏ.మహేష్, సెకి ఈడి శివ శంకర్ నాయుడు, తాసిల్దారు రవి, సెకి అధికారులు, సిబ్బంది, మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు. వర్చువల్ గా సోలార్ మెగా పార్కుకు ప్రధాని గారు శంకుస్థాపన చేసిన అనంతరం. కార్యక్రమం సభా వేదికలో తెలుగు, ఇంగ్లీష్, హిందీలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కలెక్టరు ఏ. శ్యాంప్రసాద్, సెకి వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబుతో కలిసి లాంఛనంగా ఆవిష్కరించారు. దేశంలో రామగిరి వాసులు గర్వపడే ఒక చరిత్రాత్మక కార్యక్రమం ఇదని పేర్కొన్న జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్. రామగిరి వాసులు అదృష్టవంతులు. రామగిరి పేరులో ఉన్న శ్రీరాముడు సూర్యవంశానికి చెందినవారు. ఆ సూర్యుని ద్వారానే సోలార్ ఎనర్జీని తీసుకోవడం జరుగుతోంది. కాబట్టి ఆ సూర్యుడు, శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడు రామగిరి ప్రజలపై ఉంటాయని పేర్కొన్న జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వీసీ అండ్ ఎండి కమలాకర్ బాబు మాట్లాడుతూ... వర్షాభావం ఉండడం, పంటలు లేకపోవడం, భూములు ఎక్కువగా ఉండడం వల్ల రాయలసీమ ప్రాంతంలో భూమి ఎక్కువగా ఉంది. అందులోనూ పుట్టపర్తి జిల్లా రామగిరి ప్రాంతంలో 1047 ఎకరాలలో 300 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని ప్రధాని సంకల్పించడం ఈ ప్రాంత వాసుల అదృష్టం. తద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో వారికి దాదాపు 1000 మందికి ఉపాధి లభిస్తుంది. ఈ సందర్భంగా సోలార్ ఏర్పాటులో బాగా కృషిచేసిన అచీవర్స్ కు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. అలాగే కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ తో పాటు బహుమతులను కూడా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

## పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా ప్రతి ఒకరూ అడుగులు వేయాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



















అనంతపురము, కదిలించే వార్త/ సెప్టెంబర్ 25: పర్యావరణ పరిరక్షణ, మన పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు గుర్తెరగాలి అని, ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా ప్రతి ఒకరూ అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం అనంతపురము రూరల్ మండలంలోని కక్కలపల్లె కాలనీ గ్రామ పంచాయతీలో గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఏక్ దిన్.. ఏక్ ఘంట.. ఏక్ సాథ్ (ఒకరోజు. ఒక గంట.. అందరూ కలిసి..) కార్యక్రమంలో కక్కలపల్లె సర్పంచ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని శంకర్, సీఈఓ జిల్లా పరిషత్ శివశంకర్, డీపీఓ నాగరాజు నాయుడు, ఎస్ఈ ఆర్.డబ్ల్యు.ఎస్ సురేష్, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 500 పైచిలుకు గ్రామాల్లో మరియు మున్సిపాలిటీలలో ఒకేసారి ఏక్ దిన్.. ఏక్ ఘంట.. ఏక్ సాథ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ఒకరోజు చేయవలసినది కాదని, మన ఇంట్లో మనం ఎలా శుభ్రం చేసుకుంటామో.. అలాగే మన పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇది ప్రభుత్వం మాత్రమే కాదు మన అందరి బాధ్యత అన్నారు. ప్రతిరోజు ఒక గంట, కొంత సమయం ఇంట బయట కూడా శుభ్రం చేసుకోవాలని, పరిశుభ్రత చేయడంలో మున్సిపల్ వర్కర్లకు ప్రజలు కూడా సహకారం అందించాలన్నారు. మన జిల్లా వ్యాప్తంగా 3 లక్షల మొక్కలను నాటడం జరిగింది, నాటడమే కాదు వాటిని పరిరక్షించాలన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా 15 రోజులు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు అందరూ స్వచ్ఛత హీ సేవా.. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పర్యావరణహిత బట్ట బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలతో మమేకమై కలెక్టర్ చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేసి చెత్తను ఏరవేశారు. అంతకు మునుపు పిల్లిగుండ్ల కాలనీ, కక్కలపల్లె కాలనీ గ్రామ పంచాయతీ సీతారాముల వారి గుడి సమీపంలో గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, సంపూర్ణ పోషన్ అభియాన్ కింద పౌష్టికాహార మాసోత్సవాల స్టాల్ ను కలెక్టర్ సందర్శించి, పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అక్కడే మొక్కను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అందరితో కలిసి స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేజస్విని, రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీదేవి, తహసిల్దార్ మోహన్ కుమార్, ఎంపీడీవో దివాకర్, ఆర్ఐ సందీప్, పంచాయతీ సెక్రెటరీ ఇదయతుల్లా, రెడ్ సంస్థ భానుజా, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అయా శాఖల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి దశరా శరన్నవరాత్రి ఉత్సవములు -2025

### ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము







కదిరి పట్టణం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము?? కదిరి పట్టణము - 515591, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం : 08494 - 221066, 221366

### శ్రీవారి దశరా శరన్నవరాత్రి ఉత్సవములు -2025

శ్రీవారి ఆలయములో 22.09.2025 నుండి 02.10.2025 వరకు దశరా శరన్నవరాత్రి ఆలంకార మహోత్సవములు జరుగును దశరా శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా 3 రోజు నేడు 24.09.2025 వతేదిన స్వామి వారి నృసింహస్వామి అలంకరణలో భక్తులకు దర్శనము ఇస్తున్నా ఖాద్రీ నృసింహు స్వామి వారు నేడు (24.09.2025) నృసింహా అవతరము అలంకరణ

## నౌకా పరిశ్రమ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి చేయాలి

### ఎచ్చర్ల శాసనసభ్యులు ఎన్ ఈ ఆర్ సభకు వినతి





రణస్థలం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** నౌకా పరిశ్రమ ఏర్పాటుకి ఉన్నటువంటి అవకాశాలను పర్యీలించి లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎచ్చర్ల శాసనసభ్యులు గౌరవ శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ శాసనసభ సమావేశాలలో సభకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన శాసనసభలో మాట్లాడుతూ కేంద్ర కేబినిట్ సమావేశములో గౌరవ పెద్దలు ప్రధానమంత్రి వర్యాలు షిప్ బిల్డింగ్ యూనిట్ కోసం 70 వేల కోట్లు మంజూరు చేశారని దీనిలో కొంత మేర నిధులు మనం అంది పుచ్చుకునేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తే మనరాష్ట్రం రూపు రేఖలు మారుతాయని అదే విధంగా గౌరవ పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల విజన్ శతశాతం విజయవంతం అవుతుందని ఎన్ఈఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు, ఆంధ్రప్రదేశులో 734 కిలోమీటర్లు తీరప్రాంతం ఉందన్నారు, కేంద్ర కేబినిట్ మంజూరీ చేసిన 70 వేల కోట్ల రూపాయలలో కొంత మేర మనం అందిపుచ్చుకుంటే మన రాష్ట్రం లో కొన్ని ముఖ్యమైన ప్రాంతాలలో షిప్ యూనిట్లు ఏర్పాటు కు అవకాశం ఉంటుందని దీని ద్వారా లక్షల్లో ఉద్యోగ అవకాశాలుకు అవకాశం ఉంటుందని ఆయన సభలో విన్నవించి ఆయన అభిప్రాయం సభ ముందు ఉంచారు, అదేవిధంగా ఎచ్చర్ల నియోజక వర్గంలో మత్స్యకారుల వలసల నివారణకు ఫిషింగ్ హార్బర్ లను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతం అభివృద్ధికి సహకరించాలని ఆయన సభను కోరారు. బుడగట్ల పాలెం ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కోసం టెండర్లు పిలుస్తామని గౌరవ మంత్రి వర్యులు సభలో తెలియచేయడంతో ఎన్ ఈ ఆర్ తో పాటు స్థానిక కూటమి నేతలు ప్రజలు మత్స్యకారులు ఆనందంతో కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు.

## అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అనుబంధ భవనాన్ని గురువారం గౌరవ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తో కలిసి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రారంభించారు.








అనంతపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 25:** అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అనుబంధ భవనాన్ని గురువారం గౌరవ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తో కలిసి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహచర మంత్రులు, శాసన సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఏక్ దిన్ , ఏ క్ గంట ,ఏక్ సాత్ స్వచ్ఛత - హి - సేవ విస్తృత అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

కదిలించే వార్త సెప్టెంబర్ 25 జిల్లా కలెక్టరేట్ లో ఏక్ దిన్ , ఏ క్ గంట ,ఏక్ సాత్ స్వచ్ఛత - హి - సేవ విస్తృత అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార. తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ శిఖరం, మేరునగధీరం

తెలంగాణ మట్టిలో ప్రభవించిన అమూల్య రత్నం ఎస్వీ రామారావు. తన కలంతో, గళంతో గర్జించి తన అస్తిత్వాన్ని సాహిత్య లోకానికి చాటారు. సంస్థానాల ఖిల్లా అయిన పాలమూరు జిల్లాలోని శ్రీరంగాపురంలో జన్మించిన ఆయన వనపర్తి, హైదరాబాద్‌లలో విద్య నభ్యసించారు. ఉస్మానియా వర్సిటీలో ఆచార్యులుగా, శాఖాధిపతిగా, పాఠ్యప్రణాళికా విభాగపు అధ్యక్షులుగా, ఉత్తమ అధ్యాపకులుగా, పరిశోధకులుగా, విశిష్ట విమర్శకులుగా, తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలు చేశారు. అంతేకాదు, విమర్శనా విన్యాసంతో తన విశ్వరూపాన్ని ప్రదర్శించిన ప్రతిభా పరుసవేది ఆయన.నడిగడ్డ పులిబిడ్డ అయిన సురవరం ప్రతాపరెడ్డి స్ఫూర్తితో తెలంగాణ కవితాశక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన అపరచాణక్యుడు రామారావు. గడియారం రామకృష్ణ శర్మ గాంభీర్యాన్ని, విద్వత్ గద్వాల కవుల వైదుష్యాన్ని కూలంకషంగా గర్భీకరించుకున్న సుప్త చైతన్య విమర్శనా సూర్యుడై తెలుగు నేలను పులకింపజేశారు. ఆకారంలో వామనుడైనా విద్వత్తులో త్రివిక్రమార్కుడిగా విజృంభించి తెలంగాణ సాహిత్య శక్తిని బలంగా, సోదాహరణంగా ఆధారాలతో నిరూపించిన పరిశోధనా పారంగతుడు. సాహిత్య విద్యార్థులు సాధారణంగా కవిత్వం వైపు పరుగులు తీస్తుంటే రామారావు మాత్రం విమర్శ వైపు తన దృష్టిని సారించడం ఆయన వ్యక్తిత్వ వైవిధ్యానికి ప్రబల నిదర్శనం.

# నేటి అలంకారం.. గాయత్రీదేవి



శరన్నవరాత్రుల్లో రెండో రోజు అమ్మవారిని శ్రీగాయత్రీదేవిగా అలంకరించి ఆరాధిస్తారు. 'నగాయత్ర్యాః పరం మంత్రం న మాతుః పరదైవతమ్'- గాయత్రిని మించిన మంత్రం లేదు, ఆ తల్లిని మించిన దైవం లేదు అని శాస్త్రాలు చెబుతున్నాయి.

**మాతా చతుర్ణాం వర్ణానాం వేదాంగానాం చ ఛందసాం**

**సంధ్యావందన మంత్రాణాం తంద్రాణాం చ విచక్షణా?**

నారాయణుడు గాయత్రీదేవి వైభవాన్ని నారదుడికి చెప్పిన సందర్భంలో పేర్కొన్న మంత్రం ఇది. గాయత్రి సర్వజగజ్జనని అని విశదీకరించాడు నారాయణుడు. అంతేకాదు, గాయత్రి సమస్త వేదవేదాంగాలకూ అధిదేవత. ఆమె జ్ఞానదాయిని. స్కాంద పురాణం ప్రకారం గాయత్రీదేవికి మరోపేరే సరస్వతి. అయిదు ముఖాలుగా అభివర్ణించే గాయత్రీమాతను పద్మాసినిగా కొలవటం ఆనవాయితీ. అమ్మవారి పంచముఖాలను ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమానాలకు ప్రతీకలుగా భావిస్తారు. అలాగే పంచభూతాలైన భూమి, జలం, అగ్ని, గాలి, ఆకాశాలను కూడా అమ్మవారి అయిదు ముఖాలుగా భావించి ఆరాధిస్తారు. అదేవిధంగా గాయత్రీమాత పది హస్తాలతో విరాజిల్లుతుంది. పది చేతుల్లో అమ్మవారు త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఆయుధాలను ధరిస్తుంది. వరద, అభయ హస్తాలతో భక్తులను కరుణిస్తుంది. గాయత్రీదేవి మహాశివుడిలా మూడు నేత్రాలతో దర్శనమిస్తుంది.'సకల దేవతల శక్తిసంపత్తులు నిబిడీకృతం చేసుకున్న ఏకైక మంత్రం 'గాయత్రీ మంత్రం' అందుకే అన్ని మంత్రాలు గాయత్రీ మంత్రంలో లయమవుతాయి' అన్నారు రామకృష్ణ పరమహంస. శ్రీకృష్ణ భగవానుడు కూడా గాయత్రీ మంత్ర విశిష్టతను తెలియజేశాడు. భగవద్గీతలోని 'విభూతి యోగం'లో 'గాయత్రీ ఛందసా మహమ్' అంటూ వైదిక మంత్రాల్లో గాయత్రీ మంత్రాన్ని నేనే! అని పునరుద్ఘాటించాడు.గాయత్రీ మంత్రాన్ని ఎవరైనా జపించవచ్చు. ఈ మంత్రం ప్రాణశక్తిని కాపాడుతుందని ఉపాసకుల ప్రగాఢ విశ్వాసం. వాల్మీకి మహర్షి రామాయణ కావ్యంలో ప్రతి వెయ్యి శ్లోకాలకు ఒక శ్లోకాన్ని గాయత్రీ మంత్రంలోని ఒక్కో మంత్రాక్షరంతో ప్రారంభించారు. గాయత్రీ మంత్రంలోని 24 అక్షరాలను పొందుపరుస్తూ 24వేల శ్లోకాలతో ఆదికావ్యాన్ని జాతికి అందించారు. గాయత్రీ మంత్రాక్షరాలు పొందుపరచిన 24 శ్లోకాలు గాయత్రీ రామాయణంగా ప్రసిద్ధి. దీనిని చదివితే సంపూర్ణ రామాయణం పారాయణం చేసిన ఫలం కలుగుతుందని విశ్వసిస్తారు.

# ప్రతిభావంతులకు గాలం.. హెచ్1బీ తరహాలో కే వీసా ప్రకటించిన చైనా ప్రభుత్వం

### హెచ్1బీ వీసాపై అమెరికా కఠిన నిబంధనలతో నిపుణులను ఆకర్షించేందుకు ఇతర దేశాల యత్నాలు

### నిపుణులకు వీసా ఫీజుల రద్దుకు బ్రిటన్ సర్కారు యోచన




విదేశీ ప్రతిభావంతులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఫీజును అనూహ్యంగా లక్ష డాలర్లకు పెంచి ప్రతిభావంతులైన ఉద్యోగుల రాకకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బ్రేక్ వేసిన వేళ.. అలాంటి ప్రతిభావంతులను ఒడిసిపట్టడానికి ఇతర దేశాలు సన్నద్ధమవుతున్నాయి. నిపుణులను తమ దేశానికి ఆకర్షించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. అమెరికా హెచ్1బీ తరహాలో చైనా కే వీసాను ప్రకటించింది. బ్రిటన్ కూడా ప్రతిభావంతులకు వీసా ఫీజును రద్దు చేయాలని నిర్ణయించింది. మరో భారత్ కూడా నిపుణులైన ప్రవాసీయులను తిరిగి స్వదేశానికి ఆహ్వానిస్తున్నది.

### కే-వీసా ప్రకటించిన చైనా

తన ఇమిగ్రేషన్ రూల్స్‌లో చైనా స్టేట్ కౌన్సిల్ భారీ మార్పులు చేసి కొత్తగా కే-వీసాను ప్రకటించింది. సైన్స్, టెక్నాలజీ, ఇతర స్టెమ్ రంగాల్లోని యువ విదేశీ ప్రతిభావంతులను ఆకర్షించడమే లక్ష్యంగా దీనిని ప్రకటించింది. ఈ కే-వీసాను చాలా సులభంగా పొందవచ్చునని తెలిపింది. దీనికి స్థానిక కంపెనీల స్పాన్సర్ షిప్ అవసరం ఉండదు.

### నిపుణులకు బ్రిటన్ స్వాగతం


మొన్నటి వరకు వలస ఉద్యోగులను ఎలా పంపాలా అని కిందామీద పడిన యూకే ప్రభుత్వం హఠాత్తుగా యూటర్న్ తీసుకుంది. నిపుణులను అందిపుచ్చుకోవడానికి బ్రిటన్ ముందడుగు వేస్తున్నది. విదేశీ నిపుణుల కోసం కొన్ని వీసా ఫీజులను రద్దు చేయాలని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ యోచిస్తున్నారని ఫైనాన్షియల్ టైమ్స్ వార్తా కథనాన్ని ప్రచురించింది. దేశ ఆర్థిక స్థాయిని పెంచే సైంటిస్టులు, విద్యావేత్తలు, డిజిటల్ నిపుణులను ఆకర్షించేందుకు అనుసరించాల్సిన విధానాలపై ఇప్పటికే స్టార్మర్ ఆధ్వర్యంలో 'గ్లోబల్ టాలెంట్ టాస్క్ ఫోర్స్' చురుకుగా పనిచేస్తున్నదని తెలిపింది. ప్రపంచంలోని టాప్ 5 యూనివర్సిటీల్లో చదివిన వారిని, వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మక బహుమతులను గెల్చుకున్న వారికి వీసా ఫీజును సున్నాకు తగ్గించాలని వీరు యోచిస్తున్నారు. దేశ ఆర్థిక వృద్ధిని పెంచే ప్రయత్నంలో ప్రపంచంలోని అత్యుత్తమ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, డిజిటల్ నిపుణులను ఆకర్షించే ఆలోచనలపై పనిచేస్తోందని, నెంబర్ 10 డౌన్‌టౌన్ స్ట్రీట్‌లో, ట్రెజరీ లోపల జరిగిన చర్చలపై వివరించిన వ్యక్తులను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. 'విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి రావాలి' విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి రావాలంటూ పీఎంవో కార్యాలయం ముఖ్య అధికారి డాక్టర్ పీకే మిశ్రా పిలుపునిచ్చారు. 'కెపాసిటీ బిల్డింగ్ కమిషన్'లో భాగంగా ప్రతిభావంతులైన ప్రవాస భారతీయులను భారత్‌కు తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు.

### హెచ్-1బీ ఫీజు పెంపు నుంచి డాక్టర్లకు మినహాయింపు?

**వైట్ హౌస్ ప్రతినిధి అంచనా**

ట్రంప్ ప్రభుత్వం తాజాగా పెంచిన హెచ్-1బీ వీసా ఫీజు నుంచి డాక్టర్లకు మినహాయింపు ఇచ్చే అవకాశం ఉన్నట్లు వైట్ హౌస్ సోమవారం వెల్లడించింది. గ్రామీణ అమెరికాలో ఇప్పటికే ఉన్న డాక్టర్ల కొరతను దృష్టిలో ఉంచుకుని దిగ్గజ వైద్య సంస్థలు వ్యక్తం చేసిన ఆందోళనను పురస్కరించుకుని ట్రంప్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు వైట్ హౌస్ అధికార ప్రతినిధి టేలర్ రోజెర్స్ బ్లూమ్‌బర్గ్ న్యూస్‌కి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవకులకు తీవ్ర కొరత ఉన్న కారణంగా దవాఖానలకు డాక్టర్ల నియామకాల కోసం హెచ్-1బీ ప్రోగ్రామ్ అత్యంత కీలకంగా మారింది. పెద్ద దవాఖానలు డాక్టర్లను, హెచ్-1బీ ప్రోగ్రామ్ ద్వారా స్పాన్సర్ చేస్తుంటాయి. తమ వైద్య శ్రామిక శక్తిలో అంతర్జాతీయ మెడికల్ గ్రాడ్యుయేట్లు కీలక భాగస్వాములని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబీ తెలిపారు. డాక్టర్ల కొరత ఉన్నట్లు గుర్తించిన ప్రదేశాలలో 7.6 కోట్ల మందికి పైగా అమెరికన్ పౌరులు నివసిస్తున్నట్లు సమాచారం.

# వణికిస్తున్న ఇన్‌ఫ్లూయెంజా.. పిల్లలు, వృద్ధులు గర్భిణులు జాగ్రత్త



ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు తదితర లక్షణాలతో జనం ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్‌లో ఈ లక్షణాలతో కూడిన రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. అయితే వర్షాకాలంలో ఏర్పడే వాతావరణ మార్పుల కారణంగానే సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా హెచ్3ఎన్2 ఉపరకానికి చెందిన ఇన్‌ఫ్లూయెంజా%ూ%. పంజా విసురుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్న వారిలో దాదాపు 80 శాతం మంది ఇన్‌ఫ్లూయెంజా బాధితులే. ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. వర్షాకాలంలో దీనిప్రభావం అధికంగా ఉంటుంది. అయితే ఈ ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలేంటి, ఇది రావడానికి గల కారణాలు, దీనికి అందుబాటులో ఉన్నచికిత్స, వైరస్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.సాధారణంగా వర్షాకాలంలో గాలిలో తేమ శాతం అధికంగా ఉంటుంది. దీని వల్ల వాతావరణంలోని వైరస్‌లు చురుకుగా మారి గాలిలో తేలుతుంటాయి. శ్వాస తీసుకున్నప్పుడు ఇన్‌ఫ్లూయెంజా, ఇతర వైరస్‌లు సులభంగా మన శరీరంలోకి ప్రవేశించి ప్రభావం చూపుతాయి. ఫలితంగా ఆయా వైరస్‌లతో కూడిన జ్వరాలు, జబ్బులు వస్తాయి. ఇన్‌ఫెక్టెడ్ రోగి తుమ్మినప్పుడు గాని, దగ్గినప్పుడు గాని ఆ వ్యక్తి నోటి తుంపర్ల నుంచి వచ్చే వైరస్ ఎక్కువ దూరం వ్యాప్తి చెందుతుంది. దీంతో ఒకరి నుంచి మరొక్కరికి సులభంగా ఈ వైరస్ వ్యాపిస్తుంది. దీంతో ఒక ఇంట్లో వైరల్ ఫీవర్స్ వచ్చాయంటే వెంట వెంటనే పొరుగిళ్లలోని వారికి కూడా అంటుకునే అవకాశం ఉంటుంది.

### సర్వసాధారణం

డెంగ్యూ, చికున్‌గున్యా వంటి విష జ్వరాలతో పోల్చితే ఇన్‌ఫ్లూయెంజా పెద్ద ప్రమాదకరం కాదు. కానీ, సకాలంలో చికిత్స తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తే మాత్రం ఇది ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. ఇన్‌ఫ్లూయెంజా అనేది కరోనా తరహాలోనే అంటు వ్యాధి. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. సాధారణంగా రెండు రకాల ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌లు సీజనల్‌గా ప్రభావం చూపుతుంటాయి. అంటే వర్షాకాలం, శీతాకాలంలో ఎ, బి అనే రకానికి చెందిన ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌లు జనంపై ప్రభావం చూపుతాయి.ఎ-రకం ఇన్‌ఫ్లూయెంజా: ఇది వర్షాకాలం, చలికాలంలో ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ఈ ఫ్లూ సోకిన వారిలో జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు లాంటి లక్షణాలు కనిపిస్తాయి.బి-రకం ఇన్‌ఫ్లూయెంజా: ఇది కూడా చల్లటి వాతావరణంలో అంటే వానాకాలం, చలికాలంలోనే ప్రభావం చూపుతుంది. దీని లక్షణాలు కూడా దాదాపు ఎ-రకం ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలనే పోలి ఉంటుంది. సాధారణంగా వర్షాకాలంలో ఎ, బి రకం ఫ్లూలే అధికంగా వస్తుంటాయి.

### పిల్లలు.. వృద్ధులపై ఎక్కువ ప్రభావం..

సాధారణంగా ఇన్‌ఫ్లూయెంజా అనేది ఎవరికైనా వచ్చిపోతుంది. కానీ, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో మాత్రం ఇది తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, షుగర్, టీబీ, హెచ్ఐవీ, టీబీ, ఆస్తమా, లంగ్ ఇన్‌ఫెక్షన్ తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రమాదకరంగా మారే అవకాశాలు ఉంటాయి. సింప్టమ్యాటిక్ ట్రీట్‌మెంట్‌తోనే తగ్గినప్పటికీ సకాలంలో సరైన చికిత్స తీసుకోకపోతే వైరస్ అనేది గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు వంటి అవయవాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా ప్రధాన అవయవాలు దెబ్బతిని ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. అందుకని సీజన్‌లలో వచ్చే జ్వరాలను ముఖ్యంగా ఇన్‌ఫ్లూయెంజా లాంటి జ్వరాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో చికిత్స తీసుకోవడం శ్రేయస్కరం.

### న్యుమోనియా ముప్పు..

చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ ఫ్లూ పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇన్‌ఫ్లూయెంజా వల్ల న్యుమోనియా ఎటాక్ అయ్యే ప్రమాదం ఉంటుంది. న్యుమోనియా వచ్చి ఊపిరితిత్తులు మొత్తం ఇన్‌ఫెక్ట్ అవుతాయి. దీంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడటమే కాకుండా సకాలంలో సరైన చికిత్స అందించకపోతే పరిస్థితి చేయిదాటవచ్చు. ప్రతి 10 మంది ఇన్‌ఫ్లూయెంజా బాధితుల్లో ఇద్దరు న్యుమోనియాకు గురవుతుంటారు. అందుకని ఈ వైరస్‌ను తేలికగా తీసుకోకూడదు. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. ఇన్‌ఫ్లూయెంజాను నిర్ధారించేందుకు త్రోట్ స్వాబ్ పరీక్ష చేస్తారు. దీని ద్వారా వచ్చింది ఏ రకమైన వైరసో కూడా గుర్తించవచ్చు.

### లక్షణాలు

తీవ్రమైన జ్వరం
దగ్గు, జలుబు
ఒళ్లు నొప్పులు
గొంతు నొప్పి
ఆయాసం

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

కరోనా నియమాలు పాటించడం ఉత్తమం

ముఖానికి మాస్క్ ధరించాలి. దీని వల్ల ఫ్లూ నుంచి రక్షణ పొందవచ్చు

ఏదైనా వస్తువును తాకిన వెంటనే చేతులను శానిటైజ్ చేసుకోవాలి

భౌతిక దూరం పాటించాలి. దీని వల్ల వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందకుండా ఉంటుంది

సాధ్యమైనంత వరకు చల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎప్పటికప్పుడు వండిన వేడి వేడి ఆహారమే తీసుకోవాలి

చిన్నారులు, వృద్ధులను సాధ్యమైనంత వరకు వెచ్చని వాతావరణంలో ఉండేలా చూడాలి

ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తులు, ఆస్తమా, ఎలర్జిక్ వ్యాధులు ఉన్నవారు తెల్లవారుజామున, రాత్రి సమయాల్లో బయటికి వెళ్లకపోవడం మంచిది

### చికిత్సా పద్ధతులు

సీజనల్ వ్యాధులకు ప్రత్యేక చికిత్స అంటూ ఏమీ ఉండదు. లక్షణాల ఆధారంగా ట్రీట్‌మెంట్ అందిస్తారు. జలుబు, దగ్గు, జ్వరం తదితర లక్షణాలకు సంబంధిత ఔషధాలను సిఫారసు చేస్తారు. మూడు నాలుగు రోజులైనా లక్షణాలు తగ్గకపోతే అప్పుడు యాంటి బయాటిక్స్ ఇస్తారు.

# ప్రదీప్ మళ్లీ అదే స్ట్రాటజీనా..?



స్మాల్ స్క్రీన్ యాంకర్ ప్రదీప్ మాచిరాజు బుల్లితెర మీద తన టాలెంట్ తో ఆడియన్స్ ని మెప్పిస్తూ వచ్చాడు. షో ఎలాంటిదైనా సరే ప్రదీప్ యాంకరింగ్ చేస్తున్నాడు అంటే అది సూపర్ హిట్ అన్నట్టే లెక్క. స్మాల్ స్క్రీన్ పై రకరకాల షోస్ తో అలరిస్తున్న ప్రదీప్ 30 రోజుల్లో ప్రేమించడం ఎలా సినిమాతో హీరోగా సక్సెస్ అందుకున్నాడు. మున్నా డైరెక్షన్ లో తెరకెక్కిన ఆ సినిమా సాంగ్స్ పరంగా కూడా మంచి బజ్ ఏర్పరచుకుంది. ఐతే ప్రదీప్ మాచిరాజు ఆ సినిమా తర్వాత మళ్లీ సినిమాలు చేస్తాడని అనుకోగా మళ్లీ గ్యాప్ ఇచ్చి స్మాల్ స్క్రీన్ పై బిజీ అయ్యాడు. బుల్లితెర మీద పెద్దగా కనిపించట్లేదు.. ఇక రెండో సినిమా ప్రయత్నాలు మొదలవుతున్న టైం లో మళ్లీ షోస్ అన్నీ ఆపేసి సినిమా కోసం రెడీ అయ్యాడు. తన రెండో సినిమా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి సినిమా వచ్చింది. ఐతే సినిమా ఆశించిన రేంజ్ లో అయితే వర్క్ అవుట్ కాలేదు. ప్రదీప్ ఈ సినిమా తర్వాత అయినా సినిమాలు కొనసాగిస్తాడేమో అనుకున్నారు కానీ అది జరగలేదు. ఈమధ్య బుల్లితెర మీద పెద్దగా కనిపించని ప్రదీప్ మళ్లీ దసరా ఫెస్టివల్ టైం లో ఒక షోకి హోస్ట్ గా కనిపించాడు. మొత్తానికి ప్రదీప్ స్ట్రాటజీ ఏంటో అర్థం కావట్లేదు కానీ ఒక సినిమా చేయడం ఆ తర్వాత మళ్లీ తన షోస్ చేసుకుంటూ వెళ్లడం.. నెక్స్ట్ మరో సినిమా చేయడం మళ్లీ గ్యాప్ తీసుకోవడం ఇలా ఒక ప్లానింగ్ తో వెళ్తున్నాడు ప్రదీప్. ఐతే కంప్లీట్ గా షోస్ మానేసి హీరోగా చేయాలంటే కష్టమే. అలా అని కేవలం షోస్ చేస్తూ వెళ్తే సరిపోదు. అందుకే ప్రదీప్ అక్కడ ఇక్కడ రెండు బ్యాలెన్స్ చేస్తున్నాడు. థర్డ్ సినిమా డిస్కషన్స్.. యాంకర్ గా చేసే ప్రతి ఒక్కరు కూడా తాను కూడా హీరో అవ్వాలనే అనుకుంటాడు. ఐతే ప్రదీప్ విషయంలో అది కాస్త లేట్ గా స్మాల్ స్క్రీన్ పై మంచి క్రేజ్ వచ్చాక జరిగింది. ఇప్పటికీ ప్రదీప్ తన థర్డ్ సినిమా డిస్కషన్స్ జరుగుతున్నాయని తెలుస్తున్నా.. ఆడియన్స్ తో టచ్ తప్పితే బాగోదని మళ్లీ షోస్ చేయడం షురూ చేశాడు. మరి ప్రదీప్ స్ట్రాటజీ ఏంటో తెలియట్లేదు కానీ ప్రదీప్ సినిమాలు మాత్రం ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తున్నాయని చెప్పొచ్చు. ప్రదీప్ స్మాల్ స్క్రీన్ పై స్టార్ ఇమేజ్ తెచ్చుకోగా సినిమాల్లో కూడా తనకంటూ ఒక స్పెషాలిటీ తెచ్చుకోవాలని ట్రై చేస్తున్నాడు. ప్రదీప్ థర్డ్ సినిమా అనౌన్స్ మెంట్ కోసం ఆడియన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# స్టార్ హీరో చిత్రంలో 'ఖైదీ' విలన్!



కోలీవుడ్ నటుడు అర్జున్ దాస్ - ఖైదీ - తో ఎంత ఫేమస్ అయ్యాడో తెలిసిందే. ఒక్క విజ యం అర్జున్ కెరీర్ నే మార్చే సింది. అతడి హస్కీ వాయిస్ తో మరింత వెలుగులోకి వచ్చాడు. అతడి వాయిస్ కే అవకాశాలు కల్పించిన దర్శ కులెంతో మంది. స్టార్ హీరో పవన్ కళ్యాణ్ సైతం అర్జున్ దాస్ వాయిస్ గురించి మాట్లాడారంటే అతడెంత ప్రత్యేకమే చెప్పొచ్చు. నటుడి గా కొన సాగుతూనే అవసరం మేర వాయిస్ ఓవర్ సైతం అందిస్తూ మరింత ఫేమస్ అవుతున్నాడు. టాలీవుడ్ అతడిని హీరోగానూ వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేసింది. బుట్టబొమ్మ-లో హీరోగా నటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న - ఓజీ - లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. తెలుగులో ఇది రెండవ చిత్రం కావడం విశేషం. పవన్ కళ్యాణ్ సినిమాలో భాగమయ్యాడంటే? హిట్ అయితే అర్జున్ దాస్ మరింత బిజీ అవుతాడు. మెయిన్ లీడ్స్ లో ఎంపికకు ఛాన్సెస్ ఉన్నాయి. ఇక తమిళ్ లో మాత్రం ఫుల్ బిజీగా ఉన్నాడు. చేతినిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతున్నాడు. ఈ నేపథ్యంలో తాజాగా బాలీవుడ్ లో కూడా ఎంట్రీ ఇస్తున్నాడు. అక్కడ ఏకంగా %-%డాన్ 3%-% తోనే లాంచ్ అవ్వడం విశేషం. రణవీర్ సింగ్ కథానాయకుడిగా హిట్ ఫ్రాంచైజీ %-%డాన్%-% నుంచి %-%డాన్ 3%-%కి రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. పర్హాన్ అక్తర్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తోన్న చిత్రమిది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమాలో ఓ విలన్ పాత్రకు అర్జున్ దాస్ ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఖైదీ, విక్రమ్, మాస్టర్ చిత్రాల్లో అర్జున్ దాస్ పోషించిన పాత్రలు చూసి పర్హాన్ తాను రాసిన ఓ పాత్రకు అర్జున్ పర్ఫెక్ట్ గా యాప్ట్ అవుతాడని భావించి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. 15 ఏళ్ల తర్వాత మరోసారి: ఇదే చిత్రంలో షారుక్ ఖాన్, అమితాబచ్చన్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ చిత్రంలో ఇంకా మరింత మంది స్టార్లు యాడ్ అవుతారని వినిపిస్తోంది. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, కియారా అద్వానీ లాంటి భామలు ఎంటర్ అవుతున్నారే ప్రచారం జరుగుతోంది. డిసెంబర్ లేదా జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని సమాచారం.% తొలి చిత్రం 1978 లో రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. అటుపై %-%డాన్2%-% 2011లో షారుక్ ఖాన్ హీరోగా పర్హాన్ అక్తర్ దర్శకత్వంలో నే రిలీజ్ అయింది. మళ్లీ 15 ఏళ్ల తర్వాత డాన్ 3%-% పట్టాలెక్కిస్తున్నారు.

# మహేష్ కి మ్యాచ్ అయ్యే బొమ్మ..!



టాలీవుడ్ స్టార్స్ అంతా కూడా భారీ సినిమాలతో పాన్ ఇండియా పాన్ వరల్డ్ రిలీజ్ అంటున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఓజీ తో తన స్టైలిష్ యాక్షన్ సినిమాతో వస్తున్నారు. సుజిత్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఓజీ సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ కాబోతుంది. ఐతే ఇప్పటికే ఎన్ టీ ఆర్, రాం చరణ్, అల్లు అర్జున్, ప్రభాస్ ఇలా అందరు పాన్ ఇండియా సినిమాలతో వారి ఇమేజ్ కి తగిన సినిమాలు చేస్తున్నారు. ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఓజీతో తన రేంజ్ సినిమాతో వస్తున్నారు. ఐతే టాలీవుడ్ స్టార్స్ లో మహేష్ ఒక్కడే ఇప్పటివరకు పాన్ ఇండియా రిలీజ్ సినిమా చేయలేదు. రాజమౌళితో చేస్తున్న సినిమా.. అఫ్కోర్స్ ప్రస్తుతం రాజమౌళితో చేస్తున్న సినిమా ఉంది. కానీ స్టార్స్ తమ ఇమేజ్ కి తగిన సినిమాలు.. తమ రేంజ్ పెంచుకునే సినిమాలను చేస్తున్నారు. కానీ రాజమౌళి సినిమా ముందు వరకు మహేష్ సోషల్ మెసేజ్ సినిమాలు చేస్తూ వచ్చాడు. డిఫరెంట్ కంటెంట్ తో కమర్షియల్ సినిమాలు చేయడం మంచిదే కానీ స్టార్ ఖలేజా తెలియాలంటే వాళ్ల ఇమేజ్ కి మ్యాచ్ అయ్యే ఒక భారీ బొమ్మ పడాల్సిందే. మహేష్ కి ఆల్రెడీ రాజమౌళితో సినిమా అలాంటి ప్రాజెక్టే.. అదే కాదు ఆ నెక్స్ట్ కూడా మహేష్ అలాంటి సినిమాలే చేయాల్సి ఉంటుంది. టాలీవుడ్ లో మోస్ట్ ఫ్యాన్ బేస్ ఉన్న వారిలో మహేష్ ఒకడు.. కాబట్టి మహేష్ కూడా తన రేంజ్ కి తగిన సినిమాలు చేస్తే చూడాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. మహేష్ కేవలం తెలుగు సినిమాలు చేసే నేషనల్ వైడ్ గా ఫాలోయింగ్ తెచ్చుకున్నాడు. వాణిజ్య ప్రకటనల్లో కూడా మహేష్ ఎక్కువ క్రేజ్ తెచ్చుకున్నాడు. సినిమాల పరంగా తన రేంజ్ పెంచుకోవాలని ఎప్పుడు ప్రయత్నించలేదు. మహేష్ పాన్ ఇండియా సినిమాలు.. అంతకుముందు బాలీవుడ్ సినిమాలు చేయరా అంటే దే కాంట్ ఎఫర్డ్ మీ అని చెప్పాడు. కానీ ఇప్పుడు తెలుగు సినిమానే పాన్ ఇండియా రిలీజ్ లు అవుతున్నాయి. సంచలనాలు సృష్టిస్తున్నాయి కాబట్టి తెలుగు దర్శకులతోనే మహేష్ పాన్ ఇండియా సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది. రాజమౌళి సినిమా తర్వాత మహేష్ సందీప్ వంగ, సుకుమార్ ఇలా టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా రేంజ్ లో సక్సెస్ అందుకుంటున్న డైరెక్టర్స్ తో పనిచేస్తారని తెలుస్తుంది. సూపర్ స్టార్ మహేష్ రాజమౌళి సినిమా తర్వాత తన నెక్స్ట్ స్టెప్ కచ్చితంగా ఫ్యాన్స్ అందరినీ సర్ ప్రైజ్ చేసేలా ఉంటుందని తెలుస్తుంది. ఎస్.ఎస్.ఎం.బి 29 సినిమా రిలీజ్ తర్వాత కచ్చితంగా బాలీవుడ్ డైరెక్టర్స్ సైతం మహేష్

# అనుమానాలు రేకెత్తిస్తున్న ఎన్టీఆర్ కొత్త లుక్.. దేవర 2 సాధ్యమేనా?



యంగ్ టైగర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్ఆర్ఆర్ సినిమాతో ఏకంగా ఆస్కార్ రెడ్ కార్పెట్ పై నడిచి గ్లోబల్ స్థాయి ఇమేజ్ ను సొంతం చేసుకున్నారు ఈ ఇద్దరు హీరోలు. ఈ సినిమా తర్వాత భారీ అంచనాలతో విడుదలైన పాన్ ఇండియా చిత్రం దేవర. మొదట మిక్స్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా.. సైలెంట్ గా 600 కోట్ల క్లబ్ లోకి చేరిపోయి రికార్డు సృష్టించింది. ఈ సినిమా తర్వాత దేవర 2 కి పెద్దగా స్కోప్ లేక పోయినా సినిమా ఉంటుందని ప్రకటిం చారు. కానీ అది పట్టాలెక్కలేదు. మరొక వైపు ఎన్టీఆర్ బాలీవుడ్లో తొలి సినీ రంగ ప్రవేశం చేస్తూ చేసిన చిత్రం వార్ 2. హృతిక్ రోషన్ హీరోగా యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో ఆగస్టు 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ సినిమా ఎన్టీఆర్ కి పెద్దగా వర్క్ అవుట్ కాలేదు. దీంతో బాలీవుడ్ కి వెళ్లి బొక్క బోర్ల పడ్డారు ఎన్టీఆర్ అంటూ కొంతమంది కామెంట్లు కూడా చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ అనే టైటిల్ తో సినిమా చేస్తున్నారు. తాజాగా ఎన్టీఆర్ లుక్ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఇందులో ఆయన చాలా బక్క చిక్కిపోయి కనిపిస్తున్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ లుక్ చూసిన వారికి కంత్రి సినిమాలో లాగా ఉందని కామెంట్ చేస్తుంటే.. మరి కొంత మంది ఈ లుక్ తో దేవర 2 సాధ్యమవుతుందా అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దేవర సినిమాలో చాలా బొద్దుగా కనిపించారు ఎన్టీఆర్. ఆ సమయంలో ఆయన కొంచెం బరువు కూడా పెరిగారు. కానీ ఇప్పుడు ప్రశాంత్ నీల్ మూవీ కోసం మళ్లీ సన్నబడ్డారు. దేవర 2కి మళ్లీ బరువు పెరగాల్సి ఉంటుంది. ఇప్పుడున్న లుక్ తో దేవర 2 తీయడం అసాధ్యం అంటూ అభిమానులు కూడా తమ అభి ప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అసలే దేవర 2 ఉంటుందా? లేదా? అని అనుమానాలు వ్యక్తం అవుతున్న వేళ.. ఇప్పుడు ఎన్టీఆర్ లుక్ కూడా అనుమానాలు రేకెత్తిస్తోంది. ఏది ఏమైనా దేవర 2 సినిమాపై డైరెక్టర్ కొరటాల శివ మళ్లీ క్లారిటీ ఇవ్వాలని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.. %ూశ్రీంశీ =ఝు౦% - టాప్ ఓపెనింగ్స్.. కి దగ్గరగా ఎన్టీఆర్ విషయానికొస్తే.. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. ఇందులో రుక్మిణి వసంత్ హీరోయిన్గా నటిస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. పైగా మార్చి నెలలో ఎన్టీఆర్ కూడా ఈ సినిమా షూటింగ్లో భాగమయ్యారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఈ సినిమా తర్వాత ఎన్టీఆర్ దేవర 2 లో నటిస్తారా లేక మరో కొత్త ప్రాజెక్టు అనౌన్స్ చేస్తారా అన్నది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా ఇప్పుడు ఎన్టీఆర్ లుక్ మాత్రం అందరిలో పలు అనుమానాలు క్రియేట్ చేస్తోంది అని చెప్పడంలో సందేహం లేదు.

# 'బ్యూటీ' మూవీ రివ్యూ

**నటీనటులు: నీలాఖి పాత్ర- అంకిత్ కోయ- నరేష్- వాసుకి- నితిన్ ప్రసన్న- మురళీధర్ గౌడ్- ప్రసాద్ బెహరా తదితరులు**

**సంగీతం: విజయ్ బుల్గానిన్**

**ఛాయాగరహణం: శ్రీ సాయికుమార్ దార**

**నిర్మాతలు: అడిదల విజయ్ పాల్ రెడ్డి- ఉమేష్ కుమార్ బన్సాల్**

**కథ- స్క్రీన్ ప్లే: ఆర్వీ సుబ్రహ్మణ్యం**

**అడిషనల్ స్క్రీన్ ప్లే- మాటలు- దర్శకత్వం: జేవీఎస్ వర్ధన్**



'లిటిల్ హార్ట్స్' అనే టీనేజీ లవ్ స్టోరీ సంచలనం రేపుతున్న సమయంలోనే ఈ తరహా కథతో తెరకెక్కిన మరో చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అదే.. బ్యూటీ. ఇప్పటికే క్యారెక్టర్ రోల్స్ లో ఆకట్టుకున్న అంకిత్ కోయ.. ఒడియా నటి నీలాక్షి పాత్ర జంటగా నటించిన ఈ చిత్రాన్ని జేఎస్ఎస్ వర్ధన్ రూపొందించాడు. దర్శకుడు మారుతి ప్రెజెంట్ చేసిన ఈ సినిమా విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: అలేఖ్య (నీలాఖి పాత్ర) ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన అమ్మాయి. ఆమె తండ్రి నారాయణ (నరేష్) వైజాగ్ లో క్యాబ్ నడుపుతుంటాడు. కూతురిని ప్రాణంగా ప్రేమించే నారాయణ.. ఆమె అడిగిందీ ఏదీ కాదనడు. అంత గారాబంగా పెరిగిన అలేఖ్య.. ఇంటర్మీడియట్ చదుకుంటూనే అర్జున్ (అంకిత్ కోయ) అనే కుర్రాడితో ప్రేమలో పడుతుంది. వీరి ప్రేమ విషయం అనుకోకుండా ఇంట్లో తెలిసిపోవడంతో ఇద్దరూ కలిసి లేచిపోవాలనుకుంటారు. మరి వారి ప్రణాళిక ఫలించిందా.. అర్జున్ తో కలిసి సాగించే ప్రయాణంలో అలేఖ్య ఎదుర్కొన్న కష్టాలేంటి.. ఇంతకీ వీరి పెళ్లి జరిగిందా.. కూతురి కోసం నారాయణ ఏం చేశాడు.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.



కథనం-విశ్లేషణ: యువతను టార్గెట్ చేస్తూ.. వాళ్లలో భావోద్వేగాలు రేకెత్తించేలా టీనేజీ కథలను తెరకెక్కించి బాక్సాఫీస్ దగ్గర కాసుల పంట పండించుకోవడం దశాబ్దాల నుంచి ఉన్నదే. సీనియర్ దర్శకుడు 'చిత్రం' అనే సినిమాతో ఈ ఒరవడికి శ్రీకారం చుట్టాడు. ఆ కోవలో తర్వాత ఇబ్బడిముబ్బడిగా సినిమాలు వచ్చాయి. కానీ ఒక దశ దాటాక అవి మొహం మొత్తేసి ఆ జానర్ ఊపు కొంచెం తగ్గింది. కానీ గత కొన్నేళ్ల నుంచి మళ్లీ ఈ కథలకు ఊపు వస్తోంది. బేబీ.. కోర్ట్.. లిటిల్ హార్ట్స్ లాంటి టీనేజీ కథలను ఇప్పటి ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా తీర్చిదిద్ది విజయాలు అందుకున్నారు వాటి మేకర్స్. నిబ్బా-నిబ్బి కథలంటూ వీటి మీద సెటైర్లు వేసే వాళ్లు కూడా లేకపోలేదు. కానీ ఈ సినిమాల్లో దేనికదే ప్రత్యేకంగా నిలిచేలా ఏదో ఒక స్ట్రైకింగ్ పాయింట్ వాటిలో ఉన్న మాట వాస్తవం. ఆ ప్రత్యేకత లేకుండా ఇలాంటి కథలు నిలబడడం కష్టం. ఇప్పుడు టీనేజీ లవ్ స్టోరీతో తెరకెక్కిన 'బ్యూటీ'లో కూడా ఒక స్పెషల్ ఎలిమెంట్ ఉంది. యుక్త వయసులో వచ్చే ఆకర్షణను ప్రేమ అనుకుని పొరబడితే.. తల్లిదండ్రుల ప్రేమలోని ఔన్నత్యాన్ని గుర్తించకపోతే.. అమ్మాయి లేదా అబ్బాయి జీవితం ఎంతటి పతనాన్ని చవిచూస్తుందో ఈ సినిమాలో బలంగా చెప్పే ప్రయత్నం జరిగింది. ఐతే మంచి చెప్పాలంటే ముందు చెడు చూపించాలి కాబట్టి దాని మీదే ఎక్కువ ఫోకస్ పెట్టారు. ఆ డోస్ కొంచెం ఎక్కువైపోవడంతో ప్రేక్షకులకు కొంచెం అసహనం తప్పదు. కానీ 'బ్యూటీ'లోని షాక్ ఎలిమెంట్.. కూతురి కోసం తండ్రి పడే తపన.. ఉత్కంఠ రేకెత్తించే కొన్ని ఎపిసోడ్లు ప్రేక్షకులను బాగానే ఎంగేజ్ చేస్తాయి. చదువుకోవాల్సిన వయసులో తల్లిదండ్రుల కష్టాన్ని పట్టించుకోకుండా.. లోకం మరిచిపోయి తెర మీద అమ్మాయి-అబ్బాయి వేషాలేస్తుంటే.. కాస్త పరిణతి ఉన్న ఏ ప్రేక్షకుడికైనా కచ్చితంగా చికాకు పుడుతుంది. 'బ్యూటీ'లో అమ్మాయి పాత్ర ఇలాగే ఉంటుంది. దాన్నొక ఇరిటేటింగ్ క్యారెక్టర్ అని చెప్పొచ్చు. కానీ ఆ అమ్మాయి పాత్ర అలా ఉండబట్టే ఇందులో తండ్రి పాత్ర బాగా హైలైట్ అయింది. ఆ క్యారెక్టర్ తాలూకు ఎమోషన్ ప్రేక్షకుడికి బలంగా తాకింది. మంచి విషయం చెప్పాలంటే ఈ చెడును చూపించక తప్పదు కాబట్టి 'బ్యూటీ'లో కొన్ని సీన్లు అసహనం కలిగించినా తట్టుకోక తప్పదు. లోన్ మీద క్యాబ్ నడుపుకునే తండ్రిని గొంతెమ్మ కోర్కెలు కోరి ఇబ్బంది పెట్టడంతో మొదలుపెడితే.. ముందు వెనుక చూడకుండా ప్రేమించిన వాడితో లేచిపోయి తనతో కాపురం పెట్టే వరకు హీరోయిన్ క్యారెక్టర్ వ్యవహారమంతా ప్రేక్షకులను ఫ్రస్టేట్ చేస్తుంది. కానీ ఇలాంటి మెచ్యూరిటీ లేని టీనేజీ అమ్మాయి తప్పుదోవ పడితే ఎలా ఉంటుందో ఈ సినిమాలో బలంగా చూపించి మంచి సందేశమే ఇచ్చింది చిత్ర బృందం. 'బ్యూటీ'లో ఆరంభ ఎపిసోడ్లు సాధారణంగా అనిపించినా.. ఇంటర్వెల్ ముందు నుంచి సినిమా మంచి టెంపోతో సాగుతుంది. కథలో వచ్చే మలుపులు తర్వాత ఏం జరుగుతుందా అనే ఉత్కంఠ రేకెత్తిస్తాయి. ద్వితీయార్థం కూడా మధ్యలో కొంచెం నెమ్మదించినట్లు కనిపించినా.. హీరోయిన్ పాత్రలోని అపరిపక్వత పతాక స్థాయికి చేరి అసహనం కలిగినా.. చివరి అరగంటలో మాత్రం 'బ్యూటీ' బలమైన ఇంపాక్ట్ వేస్తుంది. ప్రిక్లైమాక్సులో వచ్చే ట్విస్ట్ ఆశ్చర్యపరుస్తుంది. క్లైమాక్సు బాగానే పండింది. కూతురి కోసం ఓ తండ్రి పడే తపన కదిలిస్తుంది. ఆ ఎమోషన్ కు ఇటు యువత.. అటు తల్లిదండ్రులు కూడా బాగా కనెక్ట్ అవుతారు. ప్రేమ మైకంలో హీరోయిన్ చేసే పనులు.. ఆ పాత్రను మరీ బోల్డ్ గా చూపించడం కుటుంబ ప్రేక్షకులకు కొంత ఇబ్బంది కలిగించవచ్చు. కొంచెం డోస్ తగ్గించి ఉండాల్సింది. ఐతే యూత్ ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. 'బ్యూటీ'లో కొన్ని సమస్యలున్నప్పటికీ.. ఒకసారి చూడదగ్గ చిత్రమే. నటీనటులు: 'బ్యూటీ'లో ప్రధాన పాత్రధారులందరి పెర్ఫామెన్సులూ బాగున్నాయి. ఈ సినిమాతోనే తెలుగు తెరకు పరిచయం అయిన ఒడియా నటి నీలాఖి పాత్ర.. మెచ్యూరిటీ రాని టీనేజీ అమ్మాయి పాత్రలో చక్కగా ఒదిగిపోయింది. తన హావభావాలు ఆకట్టుకుంటాయి. కొన్ని సన్నివేశాల్లో ఆమె పాత్రకు తగ్గట్లుగా బోల్డ్ గా కూడా కనిపించి మెప్పించింది. ఇప్పటిదాకా క్యారెక్టర్ రోల్స్ చేసిన అంకిత్ కోయ.. ఈసారి లీడ్ రోల్ లో రాణించాడు. పాత్రలోని డిఫరెంట్ షేడ్స్ ను బాగా చూపించాడు. క్లైమాక్సులో తన నటన హైలైట్ గా నిలుస్తుంది. హీరోయిన్ తండ్రి పాత్రలో నరేష్ అదరగొట్టాడు. బయట ఒకలా కనిపించే నరేష్.. తెర మీద ఇలాంటి క్యారెక్టర్లలో ఒదిగిపోయే తీరు గొప్పగా ఉంటుంది. ఆయనకు జోడీగా నటించిన వాసుకి కూడా తల్లి పాత్రలో చాలా బాగా చేసింది. నితిన్ ప్రసన్న.. మురళీధర్ గౌడ్.. ప్రసాద్ బెహరా.. వీళ్లంతా వారి వారి పాత్రల్లో బాగానే చేశారు.

### సాంకేతిక వర్గం:

టెక్నికల్ గా 'బ్యూటీ' ఓకే అనిపిస్తుంది. 'బేబీ' సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ పాటల్లో 'కన్నమ్మా..' ప్రత్యేకంగా నిలుస్తుంది. మిగతా పాటలు అలా అలా సాగిపోయాయి. తన నేపథ్య సంగీతం బాగుంది. సినిమాటోగ్రాఫర్ శ్రీ సాయి కుమార్ విజువల్స్ ఆకట్టుకుంటాయి. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. ఆర్వీ సుబ్రహ్మణ్యం రాసిన కథలో విషయం ఉంది. స్క్రీన్ ప్లే మాత్రం కొంచెం ఎగుడుదిగుడుగా సాగుతుంది. దర్శకుడు జేఎస్ఎస్ వర్ధన్ కథకు కీలకమైన కొన్ని సన్నివేశాల్లో పనితనం చూపించాడు. కానీ ఓవరాల్ గా కథను నరేట్ చేసిన తీరు సోసోగా అనిపిస్తుంది. మెచ్యూర్డ్ ఆడియన్స్ దీన్ని ఎలా తీసుకుంటారన్నది సందేహం.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710